విశాఖపట్టణం
గురువారం 17 సెప్టెంబర్ 2026

For a pure tomorrow..

# జయ జయహే

epaper.jayajayahey.com  సంపుటి: 9  సంచిక: 216  వెల: రూ.5/-  పేజీలు: 8

Published From Visakapatanam Circulated by Ananthapur, Kadapa, Chittor, Srikakulam, Vijayanagaram, Thirupathi, Ongole, East, West Vijayawada, SPSR Nellore, Prakasham, Guntur, Kurnool

## గణేశ్ నిమజ్జనంలో ఘోర విషాదం

సంగారెడ్డి జిల్లాలో చెరువులో మునిగి ఆరుగురు విద్యార్థులు దుర్మరణం

అనాథాశ్రమం విద్యార్థుల మృతి పట్ల రేవంత్ దిగ్భ్రాంతి

మృతులంతా శిరీష అనాథాశ్రమానికి చెందినవారే

పటాన్‌చెరులో అలుముకున్న విషాద ఛాయలు



2



## అందరికీ రుణాలు ఇవ్వాలి

విస్తృతంగా మంజూరు చేయాలి

సూర్యఘర్‌లో ఏపీని టాప్‌లో నిలపాలి

15 శాతం ఆర్థిక వృద్ధి సాధించడమే లక్ష్యం

సీఎం చంద్రబాబు ఆదేశాలు

రాష్ట్రస్థాయి బ్యాంకర్ల సమావేశానికి హాజరు

(అమరావతి - జయజయహే)

రాష్ట్రంలోని అన్ని రంగాలు, అన్ని వర్గాలను బలోపేతం చేసేలా బ్యాంకులు విస్తృతంగా రుణాలు అందించాలని ముఖ్యమంత్రి చంద్రబాబు సూచించారు. 236వ రాష్ట్ర స్థాయి బ్యాంకర్ల కమిటీ (ఎస్ఎల్‌బీసీ) సమావేశంలో బ్యాంకర్లు, అధికారులకు ఆయన దిశానిర్దేశం చేశారు. రుణాల లక్ష్యాలను చేరుకున్నప్పుడే ఎస్ఎల్‌బీసీ సమావేశాల నిర్వహణకు సార్థకత ఉంటుందని పేర్కొన్నారు. ఎంఎస్ఎంఈలకు గతంతో పోలిస్తే ఈసారి రుణాల మొత్తం పెరిగినప్పటికీ.. ఆశించిన స్థాయిలో రుణాల మంజూరు జరగలేదని చంద్రబాబు అన్నారు. కొన్ని బ్యాంకులు రుణాల మంజూరులో చాలా వెనుకబడి ఉన్నాయని పేర్కొంటూ.. నిర్దేశించిన లక్ష్యాలను చేరుకునేలా చర్యలు తీసుకోవాలని సూచించారు. ప్రధానమంత్రి సూర్యఘర్ పథకంలో ఆంధ్రప్రదేశ్‌ను దేశంలోనే అగ్రస్థానంలో నిలపాలని ..మిగతా 2లో

# తిరుమలపై స్కై వాక్

రైల్వే స్టేషన్ నుంచి బస్టాండ్ వరకు

కేంద్ర సహకారంతో చేపడతాం

50 ఎకరాల్లో మల్టీస్టోర్ పార్కింగ్

సీఎం చంద్రబాబు నాయుడు వెల్లడి





(తిరుమల - జయజయహే)

ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు తిరుమలలోని పద్మావతి అతిథి గృహంలో సుధర్మ సమావేశ మందిరంలో మీడియా ప్రతినిధులతో సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో రాష్ట్ర మంత్రులు ఆనం రామనారాయణరెడ్డి, అనగాని సత్య ప్రసాద్, టీటీడీ చైర్మన్ బీ.ఆర్.నాయుడు, ఈవో ముద్దాడ రవిచంద్ర, జిల్లా కలెక్టర్ డాక్టర్ వేంకటేశ్వర్, టీటీడీ అదనపు ఈవో సి.హెచ్.వెంకయ్య చౌదరి, టీటీడీ జేఈవోలు డా ఎ. శరత్, గోపీనాథ్, ఎస్పీ సుబ్బరాయుడు, సీవీఎస్వో కే.వి మురళీకృష్ణ ఇతర ప్రజా ప్రతినిధులు, టీటీడీ బోర్డు సభ్యులు, ఇతర అధికారులు పాల్గొన్నారు. తిరుపతి రైల్వే స్టేషన్ నుంచి బస్టాండ్ వరకూ లింక్ చేసేలా స్కైవాక్ ఏర్పాటు చేయాలన్న ప్రతిపాదన ఉందని సీఎం చంద్రబాబు చెప్పారు. త్వరలోనే కేంద్ర సహకారంతో ఈ ప్రాజెక్టు చేపడతామన్నారు. తిరుపతి లో ఇటీవల సేకరించిన 50 ఎకరాల్లో మల్టీస్టోరీ పార్కింగ్ ఏర్పాటు చేయాలని భావిస్తున్నామన్నారు. ఉద్యోగులకు ఇంటి జాగాలకు సంబంధించి, మౌలిక సదుపాయాలు కల్పనకు రూ.230 కోట్లు వ్యయం అవుతుందన్నారు. త్వరలోనే తిరుపతిని వివిధ హైవేలకు కనెక్టు చేసేలా కార్యాచరణ చేపడతామని చంద్రబాబు చెప్పారు. తిరుపతి కేంద్రంగా పెద్ద ఎత్తున ఎకనామిక్ యాక్టివిటీ ..మిగతా 2లో

# బాబోయ్.. మేం భరించలేం..!

యూపీఐ పేపై ఎండీఆర్ సరికాదు

రూ. 2వేలు మించి చెల్లింపులపై బాదుడుతో కుదేలు

గగ్గోలు పెడుతున్న పెట్రోల్ బంక్‌ల యాజమానులు

ప్రభుత్వానికి ఆయిల్ కంపెనీల లేఖలు

(ప్రత్యేక ప్రతినిధి - జయజయహే)

రూ. 2,000 కంటే ఎక్కువ విలువైన యూపీఐ డిజిటల్ చెల్లింపులపై రూ.5 ఫ్లాట్ మర్చంట్ డిస్కౌంట్ రేట్ విధించడం పట్ల దేశవ్యాప్తంగా ఉన్న పెట్రోల్ బంకుల యజమానులు తీవ్ర నిరసన వ్యక్తం చేస్తున్నారు. తమకు లాభాల మార్జిన్ చాలా తక్కువగా ఉన్నందున ఈ అదనపు భారాన్ని భరించడం సాధ్యం కాదని, ప్రభుత్వం మినహాయింపు ఇవ్వకపోతే రూ.2,000 దాటిన యూపీఐ చెల్లింపులను పూర్తిగా నిలిపివేసి, కేవలం నగదు మాత్రమే స్వీకరిస్తామని ..మిగతా 2లో






## అనంత్‌నాగ్‌కు దాదాసాహెబ్ ఫాల్కే అవార్డు

ఐదు దశాబ్దాలకు పైగా నటజీవితం

కేజీఎఫ్‌తో పాన్ ఇండియా క్రేజ్.. ప్రధాని మోడీ ప్రత్యేక ప్రశంసలు

(ప్రత్యేక ప్రతినిధి- జయజయహే)

ఇండియన్ సినీ రంగానికి చేసిన అమూల్యమైన సేవలకుగానూ వర్సటైల్ లెజెండరీ నటుడు అనంత నాగ్‌ను కేంద్ర ప్రభుత్వం అత్యున్నత 'దాదాసాహెబ్ ఫాల్కే అవార్డు 2024'తో గౌరవించింది. గుజరాత్‌లోని కెవాడియా వేదికగా సెప్టెంబర్ 22, 2026న జరగనున్న 72వ జాతీయ చలనచిత్ర పురస్కారాల ..మిగతా 2లో



## కుట్రలను తిప్పికొట్టాలి

ఐదేళ్లు డిఎస్సీ ఊసెత్తలేదు

ఇప్పుడు లేనిపోని ఆరోపణలు

నాతో చర్చకు వస్తే సమాధానం చెబుతా

మంత్రి నారా లోకేశ్ వ్యాఖ్యలు

(కోవూరు - జయజయహే)

కోవూరులో టీడీపీ కార్యకర్తలు, నేతల సమన్వయ సమావేశంలో మంత్రి నారా లోకేశ్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా పార్టీ కార్యకర్తలను ఉద్దేశించి ఆయన పలు కీలక వ్యాఖ్యలు చేశారు. నెల్లూరులో తనకు పలికిన స్వాగతం ఎప్పటికీ మర్చిపోలేనని అన్నారు. ఎన్టీఆర్ పార్టీ స్థాపించిన సమయంలో తొలి కార్యకర్తగా బుచ్చిరెడ్డిపాలెంకు చెందిన బెజవాడ పాపిరెడ్డి ఉన్నారని గుర్తుచేశారు. డబ్బులు ఎంతో మంది సంపాదిస్తారని.. అయితే ప్రజలకు సేవ చేయాలనే ఆలోచన వీపీఆర్ దంపతుల్లో చూశానని లోకేశ్ అన్నారు. ప్రజలకు సేవ చేయాలనే ఉద్దేశంతోనే వారు రాజకీయాల్లోకి ..మిగతా 2లో

# పోలీసు శాఖలో 1,156 ఉద్యోగాలు భర్తీ

నోటిఫికేషన్ జారీ చేసిన ప్రభుత్వం

అగ్నిమాపక, జైళ్ల శాఖలో ఖాళీలు భర్తీకి యోచన



(అమరావతి - జయజయహే)

రాష్ట్ర స్థాయి పోలీస్ రిక్రూట్‌మెంట్ బోర్డ్ పోలీస్, అగ్నిమాపక, జైళ్ల శాఖల్లో ఖాళీగా ఉన్న వివిధ పోస్టుల భర్తీకి సంబంధించి నోటిఫికేషన్ విడుదల చేసింది. అర్హులైన అభ్యర్థుల నుంచి ఆన్‌లైన్ ద్వారా దరఖాస్తులను ఆహ్వానిస్తోంది. మొత్తం 1,156 ఖాళీల వివరాలు కింది విధంగా ఉన్నాయి. జూలై 1, 2026 నాటికి అభ్యర్థులు ఇంటర్మీడియట్ లేదా దానికి సమానమైన పరీక్షలో ఉత్తీర్ణత సాధించి ఉండాలి. ఎస్సీ, ఎస్టీ అభ్యర్థులు పదో తరగతి ఉత్తీర్ణులై, ఇంటర్మీడియట్ మొదటి సంవత్సరం పరీక్షలకు హాజరై ఉంటే సరిపోతుంది. అభ్యర్థులకు తగిన శారీరక ప్రమాణాలు మరియు వైద్య ప్రమాణాలు (రెండు కళ్లలోనూ 6/6 దృష్టి) ఉండాలి. పోస్ట్ కోడ్‌లు 21, 22: జనరల్ అభ్యర్థుల వయస్సు 18 నుండి 24 సంవత్సరాల మధ్య ఉండాలి (02-07-2002 నుండి ..మిగతా 2లో



## 19 నాటికి అల్పపీడనం

ఉత్తరాంధ్ర - ఒడిశా వైపు పయనం

మూడు రోజులపాటు వర్షాలు

2

For a pure tomorrow.. జయహో

# తిరుమలపై స్కై వాక్

మొదటి పేజీ తరువాయి...

జరగాలని సీఎం ఆకాంక్షించారు. శ్రీవారిని దర్శించుకోడానికి వచ్చే వారితో తిరుమల తిరుపతి సర్వీస్ హబ్‌గా మారుతుందన్నారు. తిరుమలతో పాటు తిరుపతిలోనూ శ్రీవారి బ్రహ్మోత్సవాలు వైభవం కనపడాలన్నారు. ఆధ్యాత్మికంగా ప్రజల్ని కలిపేందుకు ఈ ఉత్సవాలు అత్యంత కీలకమని చెప్పారు.. 'తిరుమలలో జరిగే కల్యాణాలకు అత్యంత విశిష్టత ఉంటుంది. వెడ్డింగ్ డెస్టినేషన్‌గా తిరుపతిని మార్చాలన్నది మా ఆలోచన. తిరుపతి, తిరుమల అంతా నెట్‌జీరో కాన్సెప్ట్ విధానంలోనే కార్యకలాపాలు నిర్వహించాలి. సౌర, పవన విద్యుత్ తో పాటు బ్యాటరీ స్టోరేజి ద్వారా విద్యుత్ ఉత్పత్తి జరగాలి. ప్రతీ టీటీడీ భవనంపైనా సౌరవిద్యుత్ ప్యానళ్లు ఏర్పాటు చేయాలని సూచిస్తున్నా. ప్రస్తుతం కోటి యూనిట్లు ఉత్పత్తి చేస్తుంటే 10 కోట్ల యూనిట్లు టీటీడీ వినియోగిస్తోంది.' అని చంద్రబాబు అన్నారు. ఉత్పత్తి అయ్యే వ్యర్థాలు సర్క్యులర్ ఎకానమీకి వెళ్లే విధంగా చర్యలు చేపట్టాలని చంద్రబాబు అన్నారు. పర్యావరణాన్ని కాపాడుకునేలా జీరో వేస్ట్ విధానం అమలు కావాలన్నారు. ఓ మోడల్ గా తిరుమల అభివృద్ధి కావాలని చెప్పారు. దేశంలోని అన్ని దేవాలయాల కంటే తిరుమల తిరుపతి అత్యంత పరిశుభ్రంగా చక్కటి నిర్వహణలో ఉందని కొనియాడారు. '2300 ఏళ్ల నుంచి ఉన్న ఈ దేవాలయం ప్రపంచంలోనే అత్యుత్తమ దేవాలయంగా ఉండాలి. అత్యంత సేవాభావంతో నిర్వహిస్తున్నాం కాబట్టే దేశవ్యాప్తంగా, ప్రపంచ వ్యాప్తంగా భక్తులు ఇక్కడికి వస్తున్నారు.



టీటీడీలో ఎస్వీ అన్నదానం ట్రస్ట్‌కు దాదాపు రూ.3,165 కోట్లు కార్పస్ ఫండ్ ఉంది. భవిష్యత్తులో అన్నప్రసాదాలు మరింత మెరుగ్గా అందించేలా చర్యలు తీసుకోవాలి. ప్రాణదానం ట్రస్ట్ క్రింద రోగులకు మరింత నాణ్యమైన వైద్య సేవలు అందాలి. స్విమ్స్, బర్డ్, రుయా, సెంట్రల్ హాస్పెటల్, కార్డియాలజీ ఆసుపత్రులను అనుసంధానం చేసే దిశగా అధికారులకు సూచించాం. వీటితో పాటు మానవ సేవయే మాధవ సేవ అన్నట్లు శ్రీవారి వైద్య సేవలను విరివిగా అందించేలా పటిష్ట చర్యలు చేపట్టాం.' అని చంద్రబాబు చెప్పారు. శ్రీవారి సేవలో కల్చరల్ ప్రోగ్రాంలు, కల్చరల్ వింగ్‌లను ఏర్పాటు చేయమన్నామని ముఖ్యమంత్రి గుర్తుచేశారు. టీటీడీ విద్యాసంస్థల్లో ముఖ్యంగా పాలిటెక్నిక్ కళాశాలలో స్కిల్ డెవలప్మెంట్ ఏర్పాటు చేసి ఉపాధికి శిక్షణ ఇస్తున్నట్టుగా చెప్పారు. వృక్ష గోవిందం కార్యక్రమంలో భాగంగా చెట్లు నాటే కార్యక్రమాన్ని రూపొందించామన్నామని తెలిపారు. తిరుపతిని ఆధ్యాత్మిక హబ్ గా మార్చేలా ప్రణాళికలు చేస్తున్నట్టుగా సీఎం చంద్రబాబు ప్రకటించారు. దాదాపు 5 వేల ఆలయాలను నిర్మాణం, ఉన్న ఆలయాలకు అవసరమైన చోట పునర్ నిర్మాణం చేసేలా కార్యాచరణ రూపొందించాలని ఆదేశించామన్నారు. శిష్ట రక్షణ- దుష్ట శిక్షణ అనేది స్వామివారే చూసుకుంటారన్నారు. టీటీడీ ఆధ్వర్యంలో ఉన్న 65 ఆలయాలను ఏ, బీ, సీ కేటగిరీలుగా విభజించి అభివృద్ధి కార్యక్రమాలను వేగవంతం చేయమన్నామని, అదేవిధంగా శ్రీవారి ఆస్తులు, ఆభరణాలు, బంగారం, నిధులు, భూములు.. ఇలా అన్ని వివరాలు ఆన్లైన్లో ఉంచేలా చర్యలకు ఆదేశించామన్నారు. 'మారిషస్, న్యూజిలాండ్ లాంటి దేశాల్లో శ్రీవారి ఆలయాలు నిర్మించాలని అడుగుతున్నారు. దీని గురించి కూడా ఆలోచన చేస్తున్నాం. దేశంలోని ఇతర ప్రాంతాల్లోనూ శ్రీవారి ఆలయాలు నిర్మించాలని కోరుతున్నారు వచ్చే ఏడాదికి సోమశిలకు, ఆపై కండలేరు బాలాజి సాగర్‌కు నీరు తీసుకొస్తాం. వచ్చే ఏడాదికి కల్యాణి డ్యామ్‌కు కూడా నీటిని తరలిస్తాం. ఓ మారు తీవ్ర వర్షాభావం కారణంగా దేవాలయం మూసివేయాలన్న ప్రతిపాదన వచ్చింది. కల్యాణి డ్యామ్ నుంచి పైపులైన్‌ను వంద రోజుల్లో వేసి తిరుమలకు నీరు తరలించాం.' అని చంద్రబాబు గుర్తుచేశారు.

## బాబోయ్.. మేం భరించలేం..!

మొదటి పేజీ తరువాయి...

హెచ్చరిస్తున్నారు. ఢిల్లీ ఎన్‌సీఆర్, పంజాబ్, ఉత్తరప్రదేశ్, ముంబై, కర్ణాటక, రాజస్థాన్ రాష్ట్రాలకు చెందిన డీలర్లు ప్రభుత్వ నిర్ణయంపై ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. లీటరు పెట్రోల్ లేదా డీజిల్‌పై తమకు దక్కేది కేవలం రూ.2.40 నుంచి రూ.3.40 వరకు మాత్రమేనని, దీనిని కూడా ప్రభుత్వం, ఆయిల్ మార్కెటింగ్ కంపెనీలు నిర్ణయిస్తాయని చెబుతున్నారు. "ఇంధన విక్రేతలకు ఈ రుసుము నుంచి మినహాయింపు ఇవ్వకపోతే, రూ.2,000 పైబడిన యూపీఐ చెల్లింపులను స్వీకరించడం నిలిపివేయక తప్పదు" అని ఫెడరేషన్ ఆఫ్ ఆల్ ఇండియా పెట్రోలియం ట్రేడర్స్ ప్రతినిధి మోంటీ సెహగల్ స్పష్టం చేశారు.

### ప్రభుత్వానికి, ఆయిల్ కంపెనీలకు లేఖలు

పెట్రోల్ బంకులను సాధారణ చిల్లర వర్తకులతో పోల్చలేమని అఖిల కర్ణాటక ఫెడరేషన్ ఆఫ్ పెట్రోలియం ట్రేడర్స్ కేంద్ర ప్రభుత్వానికి, ప్రభుత్వ రంగ ఆయిల్ కంపెనీలకు లేఖ రాసింది. ఇంధన విక్రయ ధరలను కంపెనీలే నిర్ణయిస్తాయని, డిజిటల్ చెల్లింపుల వ్యయం పెరిగిందనే కారణంతో డీలర్లు సొంతంగా పెట్రోల్ ధరలను పెంచుకునే వెసులుబాటు ఉండదని లేఖలో వివరించింది. దేశవ్యాప్తంగా ఉన్న యూపీఐ డేటాను పరిశీలిస్తే, ప్రతిరోజూ బంకుల్లో రూ.1,573 కోట్ల విలువైన 2.39 కోట్ల యూపీఐ లావాదేవీలు జరుగుతున్నాయని ఎంపవరింగ్ పెట్రోలియం డీలర్స్ ఫౌండేషన్ సభ్యుడు హేమంత్ సిరోహి వెల్లడించారు. ఇందులో దాదాపు 20 శాతం లావాదేవీలు రూ.2,000 కంటే ఎక్కువ మొత్తంతో సాగుతున్నాయి. దీనివల్ల ప్రతి బంకుపై రోజుకు రూ. 230 నుంచి రూ. 250 వరకు అదనపు భారం పడుతుందని ఆవేదన వ్యక్తం చేశారు. అటు ఆల్ ఇండియా పెట్రోలియం డీలర్స్ అసోసియేషన్ సెప్టెంబర్ 16న ప్రభుత్వానికి లేఖ రాస్తూ రూ. 2,000 దాటిన యూపీఐ లావాదేవీలపై ఎండీఆర్ నుంచి పూర్తి మినహాయింపు ఇవ్వాలని కోరింది. ఇంధన కొనుగోళ్లు ఎక్కువ మొత్తంలో ఉంటాయని, అందువల్ల రూ.2,000 కంటే ఎక్కువ చెల్లింపులు సర్వసాధారణమని పేర్కొంది.

### ఎన్‌పీసీఐ వివరణ ఏంటి?

2026 ఏప్రిల్ నాటికి దేశవ్యాప్తంగా 1,03,023 పెట్రోల్ బంకులు ఉన్నాయి. వీటిలో 90 శాతానికి పైగా ఇండియన్ ఆయిల్ , భారత్ పెట్రోలియం , హిందూస్థాన్ పెట్రోలియం నడుపుతున్నాయి. మిగిలిన వాటిని జియో-బీపీ, నయారా, షెల్ వంటి ప్రైవేట్ సంస్థలు నిర్వహిస్తున్నాయి. అయితే ఈ వ్యవహారంపై నేషనల్ పేమెంట్స్ కార్పొరేషన్ ఆఫ్ ఇండియా (ఎన్‌పీసీఐ) స్పందిస్తూ.. పెట్రోల్ బంకులకు వర్తించే రూ.5 ఫ్లాట్ రుసుము ఎంతో రాయితీతో కూడుకున్నదని తెలిపింది. పెద్ద మొత్తంలో ఇంధనం నింపుకునేటప్పుడు బంకు యజమానులకు అధిక ప్రాసెసింగ్ చార్జీల భారం పడకుండా ఇది కాపాడుతుందని వివరించింది. రూ.2,000 లోపు చేసే చెల్లింపులపై సున్నా శాతం ఎండీఆర్ కొనసాగుతుందని పేర్కొంది. ఈ నిర్ణయం డిజిటల్ చెల్లింపుల వ్యవస్థ విస్తరణపై ప్రభావం చూపుతుందని పరిశ్రమ నిపుణులు విశ్లేషిస్తున్నారు. "మర్చంట్ చార్జీలను వ్యాపారులే భరించాలని నిబంధన ఉన్నప్పటికీ, అమలు సరిగ్గా లేకపోతే వ్యాపారులు ఈ భారాన్ని వినియోగదారులపైకి నెట్టే ప్రమాదం ఉంది. ఇది డిజిటల్ చెల్లింపులపై ప్రజలకు ఉన్న నమ్మకాన్ని దెబ్బతీస్తుంది" అని బీమాపే సీఈఓ హనుత్ మెహతా అభిప్రాయపడ్డారు.

## గణేశ్ నిమజ్జనంలో ఘోర విషాదం

ప్రత్యేక ప్రతినిధి, జయజయహే:

వినాయక నిమజ్జన వేడుకల్లో తీవ్ర విషాదం చోటుచేసుకుంది. సంగారెడ్డి జిల్లా పటాన్‌చెరు మండలంలోని పెదకంజర్ల గ్రామ శివారులో ఉన్న నేరేడు చెరువులో మునిగి ఆరుగురు విద్యార్థులు ప్రాణాలు కోల్పోయారు. ఈ ఘటనతో ఆ ప్రాంతంలో పండుగ వాతావరణం ఒక్కసారిగా విషాదమయమైంది. మృతులంతా శిరీష అనాథాశ్రమానికి చెందిన విద్యార్థులుగా గుర్తించారు.శిరీష అనాథాశ్రమానికి చెందిన విద్యార్థులు గణేశ్ విగ్రహ నిమజ్జనం కోసం నేరేడు చెరువు వద్దకు వెళ్లారు. నిమజ్జనం చేస్తున్న సమయంలో ప్రమాదవశాత్తు వారు ఒకరి తర్వాత ఒకరు నీటిలో మునిగిపోయారు. సమాచారం అందుకున్న పటాన్‌చెరు పోలీసులు వెంటనే ఘటనాస్థలానికి చేరుకుని సహాయక చర్యలు చేపట్టారు. గజ ఈతగాళ్ల సహాయంతో గాలించి విద్యార్థుల మృతదేహాలను వెలికితీశారు.మృతదేహాలను పోస్టుమార్టం నిమిత్తం పటాన్‌చెరులోని ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు. విషయం తెలుసుకున్న పటాన్‌చెరు ఎమ్మెల్యే గూడెం మహిపాల్ రెడ్డి ఆసుపత్రికి చేరుకుని మృతదేహాలను పరిశీలించారు. అనాథాశ్రమ నిర్వాహకులను పరామర్శించిన ఆయన, ఈ ఘటనపై తన ప్రగాఢ సానుభూతిని వ్యక్తం చేశారు. మృతులను నర్సింహ రాజు, సుమంత్ (డిప్లొమా), గణేశ్ (డిప్లొమా), ఉదయ్ కిరణ్ (డిప్లొమా), శ్యామ్ కుమార్ (డిప్లొమా), సిద్ధార్థ (10వ తరగతి)గా గుర్తించారు. ఈ హృదయవిదారక ఘటనతో స్థానికంగా తీవ్రఎ విషాద ఛాయలు అలుముకున్నాయి. సంగారెడ్డి జిల్లా పటాన్‌చెరు, పెద్దకంజర్ల గ్రామంలో వినాయక నిమజ్జనానికి వెళ్లిన ఆరుగురు విద్యార్థులు మృతి చెందడంపై ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి తీవ్ర దిగ్భ్రాంతి వ్యక్తం చేశారు. మృతుల కుటుంబాలకు ప్రగాఢ సానుభూతి తెలిపారు. బాధిత కుటుంబాలను ఆదుకోవాలని జిల్లా యంత్రాంగాన్ని ముఖ్యమంత్రి ఆదేశించారు. గణేష్ నిమజ్జనం సందర్భంగా అన్ని చోట్ల తగిన జాగ్రత్తలు తీసుకోవాలని అధికారులకు సూచించారు.



## కుట్రలను తిప్పికొట్టాలి

మొదటి పేజీ తరువాయి...

వచ్చారని పేర్కొన్నారు. జిల్లాలో ఒక నాయకుడు తమ పార్టీ గెలవకపోతే రాజకీయ సన్యాసం చేస్తానని శపథం చేశారని, ఇప్పుడు ఆయన ఏమయ్యారని ప్రశ్నించారు. టీడీపీ మహిళలను గౌరవిస్తుందని లోకేశ్ అన్నారు. వైఎస్ భారతి గురించి సోషల్ మీడియాలో పోస్టు పెట్టిన టీడీపీకి చెందిన వారిని కూడా తాను జైలుకు పంపించానని చెప్పారు. కార్యకర్తే పార్టీకి అధినేత అని పేర్కొన్నారు. రాష్ట్రంలో 45 వేల మంది కార్యకర్తలు, కోటి 60 లక్షల ఇళ్లకు 'గడప గడపకు' వెళ్లారని లోకేశ్ తెలిపారు. పార్టీ చేపట్టే ప్రతి కార్యక్రమాన్ని కార్యకర్తలు సమర్థంగా పూర్తి చేయాలని సూచించారు. సంక్షేమం, అభివృద్ధి అనేది జోడి ఎద్దుల బండిలా రాష్ట్రాన్ని ముందుకు తీసుకెళ్తాయని అన్నారు. రాష్ట్రం పరిశ్రమలు, పెట్టుబడులకు వేదికగా మారుతోందని పేర్కొన్నారు. ఏపీపీఎస్సీకి, డీఎస్సీకి తేడా తెలియని వారు కూడా తనను ప్రశ్నిస్తున్నారని లోకేశ్ అన్నారు. ఐదేళ్ల పాటు డీఎస్సీని పట్టించుకోని వారు ఇప్పుడు దాని గురించి మాట్లాడుతున్నారని విమర్శించారు. డీఎస్సీపై మాట్లాడే వారు తనతో చర్చకు రావాలని, తాను చర్చకు సిద్ధంగా ఉన్నానని సవాల్ చేశారు. కూటమి ప్రభుత్వంపై జరిగే ప్రతి కుట్రను కార్యకర్తలు తిప్పికొట్టాలని లోకేశ్ పిలుపునిచ్చారు. ప్రభుత్వం చేపడుతున్న సంక్షేమం, అభివృద్ధి కార్యక్రమాలతో పాటు పార్టీ చేస్తున్న ప్రతి మంచి పనిని ప్రజల్లోకి తీసుకెళ్లాలని సూచించారు. 2029 ఎన్నికల్లోనూ కూటమి ప్రభుత్వం కలిసి పోటీ చేస్తుందని లోకేశ్ అన్నారు. ప్రతి కార్యకర్త కష్టపడి పనిచేయాలని, ఎన్నికల్లో గెలిస్తేనే ప్రజలకు మరింత సేవ చేయగలమని పేర్కొన్నారు. రాష్ట్రంలో ఏ ఎన్నికలు జరిగినా ఎన్డీయే జెండా ఎగరాలని, ఎప్పుడు ఎన్నికలు వచ్చినా టీడీపీ నూటికి నూరు శాతం విజయం సాధించేలా కార్యకర్తలు పనిచేయాలని నారా లోకేశ్ పిలుపునిచ్చారు.

## పోలీసు శాఖలో 1,156 ఉద్యోగాలు భర్తీ

మొదటి పేజీ తరువాయి...

01-07-2008 మధ్య జన్మించి ఉండాలి). పోస్ట్ కోడ్‌లు 42, 53, 54 (మరియు హోం గార్డులు): వయస్సు 18 నుండి 32 సంవత్సరాల మధ్య ఉండాలి (02-07-1994 నుండి 01-07-2008 మధ్య జన్మించి ఉండాలి). జుబొ, దీజ, ౖరాజ, ౖరా అభ్యర్థులకు 5 సంవత్సరాల వరకు వయోసడలింపు ఉంటుంది. అలాగే మాజీ సైనికులు, ప్రభుత్వ ఉద్యోగులు, చీజజ ఇన్‌స్ట్రక్టర్లు, విడో/విడాకులు తీసుకున్న మహిళలకు నిబంధనల ప్రకారం వయోసడలింపు వర్తిస్తుంది.

### జీతం, ఎంపిక విధానం

జీతం నెలకు రూ. 25,220 నుండి రూ. 80,910 వరకు ఉంటుంది. పోస్టుల ఎంపిక ప్రక్రియ ఐదు దశల్లో జరుగుతుంది. ప్రాథమిక రాత పరీక్ష (ప్రైమరీ రిటన్ టెస్ట్) 200 మార్కులకు ఆబ్జెక్టివ్ విధానంలో 3 గంటల పాటు జరుగుతుంది. శారీరక కొలతల పరీక్ష (గ్రామీ) ఎత్తు, ఛాతీ (పురుషులకు), బరువు (మహిళలకు) సరిచూస్తారు. శారీరక సామర్థ్య పరీక్ష 1600 మీటర్ల పరుగు, 100 మీటర్ల పరుగు, లాంగ్ జంప్ పోటీలు ఉంటాయి. ఫైనల్ రాత పరీక్షలో ఇంగ్లీష్, అర్థమెటిక్, రీజనింగ్, జనరల్ సైన్స్, హిస్టరీ, జియోగ్రఫీ, పాలిటీ, ఎకానమీ, కరెంట్ అఫైర్స్ అంశాలపై 200 ఆబ్జెక్టివ్ ప్రశ్నలు ఉంటాయి. ఫైనల్ రాత పరీక్షలో వచ్చిన మార్కుల ప్రతిభ ఆధారంగా తుది ఎంపిక జరుగుతుంది. ఓసీ, ఈడబ్ల్యూఎస్, బీసీ అభ్యర్థులకు(ఏపీ లోకల్/నాన్-లోకల్) రూ.300, ఎస్సీ, ఎస్టీ అభ్యర్థులకు(ఏపీ లోకల్స్) రూ. 150గా దరఖాస్తు రుసుము ఉంది. అధికారిక వెబ్‌సైట్ https://slprb.ap.gov.in ద్వారా ఆన్‌లైన్‌లో మాత్రమే దరఖాస్తు చేసుకోవాలి. మొదటి దశ దరఖాస్తు పూర్తి చేసి ఫీజు చెల్లించాలి. ప్రాథమిక పరీక్షలో అర్హత సాధించిన అభ్యర్థులుగ్రామీ/గ్రాజుకి హాజరయ్యే ముందు రెండో దశ దరఖాస్తు సమాచారాన్ని, ధృవీకరణ పత్రాలను అప్‌లోడ్ చేయాల్సి ఉంటుంది.

### పోస్టుల వివరాలు, ఖాళీలు

స్టైపెండరీ క్యాడెట్ ట్రైనీ పోలీస్ కానిస్టేబుల్స్ (సివిల్ - పురుషులు/మహిళలు): 542 పోస్టులు
స్టైపెండరీ క్యాడెట్ ట్రైనీ పోలీస్ కానిస్టేబుల్స్ (AR - పురుషులు/మహిళలు): 285 పోస్టులు
ఫైర్‌మెన్ (SDR & ఫైర్ సర్వీసెస్ డిపార్ట్‌మెంట్ - పురుషులు): 158 పోస్టులు
వార్డర్లు (జైళ్ల శాఖ - పురుషులు): 150 పోస్టులు
వార్డర్లు (జైళ్ల శాఖ - మహిళలు): 21 పోస్టులు



## 19 నాటికి అల్పపీడనం

(అమరావతి - జయజయహే)

రానున్న మూడు రోజుల పాటు పలు ప్రాంతాల్లో వర్షాలు కురిసే అవకాశం ఉందని భారత వాతావరణ శాఖ తెలిపింది. కోస్తాంధ్ర, యానాం, రాయలసీమ ప్రాంతాల్లో తేలికపాటి నుంచి మోస్తరు వర్షాలు లేదా జల్లులు పడే అవకాశముందని అమరావతి వాతావరణ కేంద్రం వెల్లడించింది. కొన్ని ప్రాంతాల్లో ఉరుములు, మెరుపులతో పాటు గంటకు 30 నుంచి 40 కిలోమీటర్ల వేగంతో ఈదురు గాలులు వీచే అవకాశం ఉందని పేర్కొంది. ఉత్తర థాయిలాండ్ ప్రాంతంలో సముద్ర మట్టానికి 7.6 కిలోమీటర్ల ఎత్తు వరకు విస్తరించి ఉన్న ఉపరితల ఆవర్తనం కొనసాగుతోంది. ఇది సెప్టెంబర్ 18 సాయంత్రం నాటికి ఉత్తర అండమాన్ సముద్రం వైపు కదిలే అవకాశం ఉంది. దీని ప్రభావంతో సెప్టెంబర్ 19 సాయంత్రం నాటికి ఉత్తర అండమాన్ సముద్ర పరిసరాల్లో అల్పపీడనం ఏర్పడే అవకాశం ఉందని వాతావరణ శాఖ తెలిపింది. అనంతరం ఈ అల్పపీడనం క్రమంగా బలపడి, తదుపరి మూడు నుంచి నాలుగు రోజుల్లో పశ్చిమ వాయువ్య దిశగా కదులుతూ దక్షిణ ఒడిశా--ఉత్తర ఆంధ్రప్రదేశ్ తీరాల వైపు పయనించే అవకాశం ఉందని పేర్కొంది.

### కోస్తాంధ్ర, యానాంలో వాతావరణ పరిస్థితులు

సెప్టెంబర్ 17, 18: ఒకటి లేదా రెండు చోట్ల తేలికపాటి నుంచి మోస్తరు వర్షాలు లేదా జల్లులు. గంటకు 30--40 కిలోమీటర్ల వేగంతో ఈదురు గాలులు వీచే అవకాశం. రాయలసీమ ప్రాంతంలో సెప్టెంబర్ 16 నుంచి 18 వరకు తేలికపాటి నుంచి మోస్తరు వర్షాలు లేదా ఉరుములతో కూడిన జల్లులు కొన్ని చోట్ల కురిసే అవకాశం ఉందని వాతావరణ శాఖ తెలిపింది. అక్కడక్కడా ఉరుములు, మెరుపులు సంభవించే అవకాశం ఉండగా, గంటకు 30--40 కిలోమీటర్ల వేగంతో బలమైన గాలులు వీచే అవకాశం ఉందని పేర్కొంది. ప్రస్తుతం దక్షిణ కోస్తా ఆంధ్రప్రదేశ్, దానికి ఆనుకుని ఉన్న రాయలసీమ ప్రాంతాలపై సముద్ర మట్టానికి 1.5 కిలోమీటర్ల ఎత్తులో ఉపరితల ఆవర్తనం కొనసాగుతోంది. అలాగే ఉత్తర అంతర్గత కర్ణాటక నుంచి దక్షిణ అంతర్గత కర్ణాటక, తమిళనాడు మీదుగా గల్ఫ్ ఆఫ్ మన్నార్ వరకు సముద్ర మట్టానికి 0.9 కిలోమీటర్ల ఎత్తులో అల్పపీడన ద్రోణి విస్తరించి ఉంది. వీటి ప్రభావంతో రాష్ట్రంలోని కొన్ని ప్రాంతాల్లో వర్షాలు, ఈదురు గాలులు కొనసాగే అవకాశం ఉందని అమరావతి వాతావరణ కేంద్రం వెల్లడించింది. వాతావరణ పరిస్థితులను ప్రజలు ఎప్పటికప్పుడు గమనిస్తూ, ఉరుములు, మెరుపుల సమయంలో అప్రమత్తంగా ఉండాలని సూచిస్తున్నారు.

## అనంత్‌నాగ్‌కు దాదాసాహెబ్ ఫాల్కే అవార్డు

మొదటి పేజీ తరువాయి...

ప్రదానోత్సవంలో ఈ గొప్ప పురస్కారాన్ని అందించనున్నారు. సమాచార ప్రసార మంత్రిత్వ శాఖ తమ అధికారిక ఎక్స్ ఖాతా ద్వారా ఈ బిగ్ అనౌన్స్‌మెంట్ చేసింది. ఐదు దశాబ్దాలకు పైగా సినీ రంగంలో సాగిన అనంత నాగ్ సుదీర్ఘ ప్రయాణం రాబోయే తరాలకు గొప్ప స్ఫూర్తి అని కొనియాడింది.

### ప్రధాని నరేంద్ర మోదీ ప్రత్యేక ప్రశంసలు

ఈ ప్రతిష్టాత్మక అవార్డు ప్రకటన రాగానే భారత ప్రధాని నరేంద్ర మోదీ సోషల్ మీడియా వేదికగా అనంత నాగ్‌కు హృదయపూర్వక అభినందనలు తెలిపారు. "లెజెండరీ నటుడు అనంత నాగ్ జీకి దాదాసాహెబ్ ఫాల్కే అవార్డు దక్కడంతో నా సంతోషాన్ని పంచుకుంటున్నాను" అని ప్రధాని పేర్కొన్నారు. అనంత నాగ్ ప్రదర్శించిన నటన, ఆయన కనబరిచిన వైవిధ్యం భారతీయ సినిమాలో, ముఖ్యంగా కన్నడ సినీ పరిశ్రమలో చెరగని ముద్ర వేసిందని మోదీ కొనియాడారు. ఆయన ఏ పాత్ర పోషించినా అందులో జీవించేవారని, ఈ అవార్డు ఆయన ప్రతిభకు దక్కిన సరైన గుర్తింపు అని చెప్పారు.

### ప్రముఖ టీవీ షో : మాల్గుడి డేస్

ఐదు దశాబ్దాల కెరీర్.. 300కు పైగా చిత్రాల్లో నటన 1948 సెప్టెంబర్ 4న జన్మించిన అనంత నాగ్, 1973లో వచ్చిన 'సంకల్ప' అనే కన్నడ చిత్రం ద్వారా నటుడిగా వెండితెరకు పరిచయమయ్యారు. ఆ తర్వాత 1974లో ప్రసిద్ధ దర్శకుడు శ్యామ్ బెనెగల్ తెరకెక్కించిన 'అంకుర్' సినిమాతో హిందీ పరిశ్రమలోకి అడుగుపెట్టారు. దూరదర్శన్ క్లాసిక్ టీవీ సిరీస్ 'మాల్గుడి డేస్' ద్వారా దేశమంతటా గుర్తింపు సాధించారు. కన్నడ ఇండస్ట్రీలో 250కి పైగా చిత్రాలతో కలిపి మొత్తం 300కు పైగా సినిమాల్లో వైవిధ్యమైన పాత్రలు పోషించారు. 2023 నాటికి ఆయన సినీ ప్రయాణం విజయవంతంగా 50 ఏళ్లు పూర్తి చేసుకుంది.

### 'కేజీఎఫ్'తో పాన్ ఇండియా రేంజ్ క్రేజ్

కన్నడ సినీ చరిత్రలో ఎన్నో ఐకానిక్ హిట్ సినిమాల్లో అనంత నాగ్ భాగమయ్యారు. 'బయలు దారి' (1976), 'బెంకియ బలే' (1983), 'ముంగారు మలే' (2006), 'గోధి బన్న సాధారణ మైకట్టు' (2016), 'గాలిపట 2' (2022) వంటి చిత్రాలు ఆయన కెరీర్‌లో మైలురాళ్లుగా నిలిచాయి. ప్రపంచవ్యాప్తంగా సంచలనం సృష్టించిన రాకింగ్ స్టార్ యశ్ 'కేజీఎఫ్: ఛాప్టర్ 1' (2018), 'కేజీఎఫ్: ఛాప్టర్ 2' (2022) చిత్రాల్లో సీనియర్ జర్నలిస్ట్ 'ఆనంద్ ఇంగలగి' పాత్రలో అనంత నాగ్ నటన పాన్ ఇండియా లెవల్లో ప్రేక్షకుల మనసు గెలుచుకుంది. సినిమా రంగానికి అందించిన సేవలకు గానూ 2025లో కేంద్ర ప్రభుత్వం ఆయనను 'పద్మభూషణ్' పురస్కారంతో సత్కరించింది. ఇప్పటివరకు 5 కర్ణాటక స్టేట్ బెస్ట్ యాక్టర్ అవార్డులు, 5 ఫిలింఫేర్ పురస్కారాలు అందుకున్న అనంత నాగ్‌కు ఇప్పుడు దేశంలోనే అత్యున్నత సినీ పురస్కారం దక్కడంతో అభిమానులు, చిత్ర ప్రముఖులు సంతోషం వ్యక్తం చేస్తున్నారు.

## అందరికీ రుణాలు ఇవ్వాలి

మొదటి పేజీ తరువాయి...

ప్రభుత్వం లక్ష్యంగా పెట్టుకుందని చంద్రబాబు తెలిపారు. ఈ లక్ష్యాన్ని సాధించేందుకు బ్యాంకులు పెద్దఎత్తున రుణాలు మంజూరు చేయాలని కోరారు. రాష్ట్రంలో 15 శాతం ఆర్థిక వృద్ధిని సాధించాలని లక్ష్యంగా పెట్టుకున్నప్పటికీ ఎల్‌నినో కారణంగా ప్రతికూల పరిస్థితులు ఏర్పడ్డాయని చెప్పారు. వాటిని అధిగమించేందుకు ప్రభుత్వం కృషి చేస్తోందన్నారు. కౌలు రైతులకు కూడా సమృద్ధిగా రుణాలు అందేలా బ్యాంకులు ముందుకు రావాలని సీఎం సూచించారు. స్వయం సహాయక సంఘాల మహిళలు రుణాల చెల్లింపుల్లో ఆదర్శంగా నిలుస్తున్నారని ప్రశంసించారు. ఏపీలో స్వయం సహాయక సంఘాల మహిళలు రుణాల తిరిగి చెల్లింపుల్లో దేశంలోనే మొదటి స్థానంలో ఉన్నారని తెలిపారు. రుణాలు తీసుకున్న మహిళల్లో 99 శాతానికి పైగా సమయానికి చెల్లింపులు చేస్తున్నారని, కేవలం 0.67 శాతం మంది మాత్రమే చెల్లింపుల్లో విఫలమవుతున్నారని చెప్పారు. రుణాల చెల్లింపుల్లో విఫలమైన వారి నుంచి బకాయిల రికవరీపై బ్యాంకులు ప్రత్యేక దృష్టి పెట్టాలన్నారు. ఇందుకోసం వన్‌టైమ్ సెటిల్‌మెంట్ (ఓటీఎస్) విధానాన్ని పరిశీలించాలని బ్యాంకర్లకు సీఎం చంద్రబాబు సూచించారు.

# ఎస్సీల సమస్యలపై ప్రత్యేక దృష్టి

## బాధితులకు అండగా ఉండాలి, వివక్ష రహిత సమాజాన్ని నిర్మించాలి

## ఏపీ రాష్ట్ర ఎస్సీ కమిషన్ చైర్మన్ కె.ఎస్. జవహర్




**అనకాపల్లి, సెప్టెంబర్ 16, జయ జయహే**

జిల్లాలో ఒకరోజు పర్యటనలో భాగంగా ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ఎస్సీ కమిషన్ చైర్మన్ కె.ఎస్. జవహర్ బుధవారం ఉదయం అనకాపల్లి చేరుకున్నారు. రాష్ట్ర ఎస్సీ కమిషన్ సభ్యులు రావాడ సీతారాం తో కలిసి స్థానిక గుండాల జంక్షన్‌లోని ఎస్.ఆర్. శంకరన్ మీటింగ్ కాంప్లెక్స్‌లో ప్రజా ఫిర్యాదుల పరిష్కార కార్యక్రమంలో భాగంగా ఎస్సీ సంఘాలు, దళిత నాయకులు మరియు దళిత ప్రజల నుండి ఫిర్యాదులు స్వీకరించారు. అనంతరం జిల్లా కలెక్టర్ కార్యాలయ సమావేశ మందిరంలో జిల్లా అధికారులతో సమీక్ష సమావేశం నిర్వహించారు. ముందుగా జిల్లా కలెక్టర్ విజయ కృష్ణన్, జిల్లాకు సంబంధించిన వివరాలను కమిషన్ చైర్మన్ కు వివరించారు. ఈ సందర్భంగా కమిషన్ చైర్మన్ మాట్లాడుతూ ఎస్సీ కమిషన్ దృష్టికి వచ్చిన అనేక సమస్యలు దిగువ స్థాయి అధికారుల నిర్లక్ష్యం వల్లే పై అధికారులకు, కమిషన్‌కు చేరుతున్నాయని, అధికారులు దీనిపై దృష్టి సారించాలని సూచించారు. 1989 చట్టం ప్రకారం కమిషన్‌కు ఉన్న అధికారాలు, పరిమితుల దృష్ట్యా అక్రమాలు, ల్యాండ్ గ్రాబింగ్ మరియు అట్రాసిటీ రహిత సమాజాన్ని (ఫ్రీ జోన్) నిర్మించడమే ధ్యేయంగా పనిచేస్తున్నట్లు స్పష్టం చేశారు. “రేపు చేయాల్సిన పని ఈరోజే చేయాలి, ఈరోజు చేయాల్సిన పని ఇప్పుడే చేయాలి” అనే నానుడిని గుర్తుచేస్తూ, అధికారులందరూ వచ్చిన ఫిర్యాదులపై తక్షణమే స్పందించి పరిష్కరించాలని స్పష్టం చేశారు. సమస్యలతో తమ వద్దకు వచ్చే ఎస్సీ వర్గాల ప్రజలను ఆప్యాయంగా కూర్చోబెట్టి వారి బాధలను ఓపిగ్గా వినాలని సూచించారు. సమాజంలో వెనుకబడిన వారిని మనం దూరం పెట్టడం వల్ల వారు మరింత కుంగిపోతారని ఆవేదన వ్యక్తం చేశారు. సమాజంలో అట్రాసిటీలు, వివక్ష పూర్తిగా అంతరించలేదని, అవి కొత్త రూపాలు మార్చుకుని కొనసాగుతున్నాయని చెప్పారు. ఎస్సీ వర్గాల పిల్లలకు నాణ్యమైన విద్యావకాశాలను మెరుగుపరచడం, ఆర్థిక సాధికారత సాధించేందుకు మెరుగైన ఉపాధి మార్గాలను పెంపొందించడం, చదువు, ఉపాధి ప్రాతిపదికన సమాజంలో సామాజిక సమానత్వాన్ని తీసుకురావడం, ప్రభుత్వ అధికారులు సమాజ మార్పులో ప్రధాన పాత్ర పోషించాలని, ఇది మంచి ఫలితాలను ఇస్తుందని ఆశాభావం వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా జిల్లాలో ఎస్సీ కుటుంబాలకు ప్రభుత్వం అందిస్తున్న వివిధ పథకాలను చేరుతున్నది లేనిది అధికారుల నుండి అడిగి తెలుసుకున్నారు. ముందుగా పోలీస్, అనిమల్ హస్బండ్రీ, అగ్రికల్చర్, ఇరిగేషన్, డి ఆర్ డి ఏ, ఫిషరీస్, విద్యుత్ శాఖ, డిపిఓ, అడల్ట్ ఎడ్యుకేషన్, విద్యాశాఖ, వైద్య ఆరోగ్యశాఖ మరియు పంచాయతీరాజ్ శాఖలో ఎస్సీ ఉద్యోగుల సంఖ్య, ఎస్సీ రిజర్వేషన్ అమలు, పాఠశాలల్లో ఎస్సీ విద్యార్థుల సంఖ్య తదితర అంశాలను అడిగి తెలుసుకున్నారు. ఈ సమీక్ష సమావేశంలో ఎస్సీ కమిషన్ సెక్రటరీ ఎస్ చిన్న రాముడు, జిల్లా కలెక్టర్ విజయ కృష్ణన్, పోలీస్ సూపరింటెండెంట్ తుహిన్ సిన్హా, సాంఘిక సంక్షేమ శాఖ డిప్యూటీ డైరెక్టర్ రామానందం, ఎస్సీ కార్పొరేషన్ ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్ సత్య పద్మ, ఎస్సీ కమిషన్ డైరెక్టర్లు, డివిఎంసి మెంబర్లు, జిల్లా అధికారులు, పోలీస్ అధికారులు తదితరులు పాల్గొన్నారు.



## ప్రధాని నరేంద్ర మోడీ జన్మదిన సందర్బంగా శ్రీ పరదేశమ్మ అమ్మవారి ఆలయంలో పూజలు

**విశాఖపట్నం, జయ జయహే**

చిన ముసిడివాడ మండలం బిజెపి పార్టీ ఎస్సి మోర్చ అధ్యక్షులు చింతలపూడి రమణేంద్ర ఆధ్వర్యంలో ప్రధాన మంత్రి నరేంద్ర మోడీ జన్మదిన పురస్కరించుకుని చినముసివాడ శ్రీ పరదేశమ్మ అమ్మవారి గుడిలో 108 కొబ్బరికాయలు కొట్టే కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా రాష్ట్ర కార్యవర్గ సభ్యులు చొక్కాకుల వెంకటరావు, మాజీ కార్పొరేటర్ ముమ్మన దేముడు పాల్గొని కొబ్బరికాయలు కొట్టారు. ఈ సందర్భంగా చొక్కాకుల వెంకటరావు మాట్లాడుతూ భారత దేశ ప్రధానమంత్రి నరేంద్ర మోడీ ప్రజా జీవితం లో భాగంగా గుజరాత్ రాష్ట్ర ముఖ్యమంత్రిగా 13 సంవత్సరాలు, దేశ ప్రధానిగా 12 సంవత్సరాలు పనిచేస్తూ దేశ అభివృద్ధికి, ప్రజల సంక్షేమానికి నిస్వార్థంగా పనిచేస్తున్నటువంటి నాయకుడికి శ్రీ పరదేశమ్మ వారి అనుగ్రహంతో నిండు నూరేళ్లు ఆయురారోగ్యాల తో దేశాన్ని ప్రగతి పథంలో నడిపించే శక్తిసామర్థ్యాలను ప్రసాదించాలని అమ్మవారిని కోరారు. ఈ కార్యక్రమంలో చిన ముసిడివాడ మండల అధ్యక్షులు చిక్కాల సతీష్, లీగల్ సెల్ అధ్యక్షులు పి.బాలసుబ్రహ్మణ్యం, ప్రధాన కార్యదర్శి ఆర్ డి వి ప్రసాద్, ఓ బి సి మోర్చా అధ్యక్షుడు ఐ శ్రీధర్, సోషల్ మీడియా ఇన్చార్జ్ కేవీ సంతోష్, ఉపాధ్యక్షురాలు కె.వి.ఆర్ లక్ష్మి, కార్యదర్శి సిహెచ్ భవాని, సిహెచ్ మని తదితరులు పాల్గొన్నారు.

## హజ్ యాత్రికులకు

# వైద్య పరీక్షల గడువు పెంపు

### మైనారిటీ,న్యాయ శాఖల మంత్రి ఎన్ఎండి ఫరూక్ వెల్లడి

**అమరావతి,సెప్టెంబరు16 (జయ జయహే )**



హజ్-2027 యాత్రకు ఎంపికైన యాత్రికులకు వైద్య పరీక్షలు నిర్వహించి, సంబంధిత ధ్రువీకరణ పత్రాలను సమర్పించేందుకు గడువును ఈ నెలాఖరు 30వ తేదీ వరకు పొడిగించినట్లు రాష్ట్ర మైనారిటీ సంక్షేమ, న్యాయ శాఖల మంత్రి ఎన్ఎండి ఫరూక్ తెలిపారు.హజ్ కమిటీ ఆఫ్ ఇండియా జారీ చేసిన సర్క్యులర్ నం.13, తేదీ 15.09.2026 ప్రకారం, హజ్ యాత్రకు తాత్కాలికంగా ఎంపికైన యాత్రికులు తప్పనిసరిగా ప్రభుత్వ వైద్య ఆరోగ్య కేంద్రంలో ప్రభుత్వ అల్లోపతిక్ వైద్యాధికారి ద్వారా నిర్దేశిత వైద్య పరీక్షలు చేయించుకుని, ప్రాథమిక వైద్య పరీక్ష, శారీరక దృఢత్వ ధ్రువీకరణ సర్టిఫికెట్ పొందాలని బుధవారం అమరావతిలో విడుదల చేసిన ఒక ప్రకటనలో మంత్రి ఫరూక్ పేర్కొన్నారు. ఇప్పటివరకు వైద్య పరీక్షలను పూర్తి చేయని యాత్రికులు పొడిగించిన గడువులోగా వైద్య పరీక్షలు పూర్తి చేసుకోవాలని మంత్రి సూచించారు. ఎన్ఆర్ఐ యాత్రికులు తమ ప్రస్తుత నివాస దేశంలోని ప్రభుత్వ ఆరోగ్య కేంద్రంలో వైద్య పరీక్షలు చేయించు కోవచ్చని పేర్కొన్నారు.వైద్య పరీక్షలు పూర్తయిన అనంతరం ప్రాథమిక వైద్య పరీక్ష, శారీరక దృఢత్వ ధ్రువీకరణ సర్టిఫికెట్ తోపాటు ఆన్లైన్లో చెల్లింపు మొత్తానికి సంబంధించిన రసీదును అక్టోబర్ 1వ తేదీలోపు హజ్ కమిటీ ఆఫ్ ఇండియా పోర్టల్‌లో అప్‌లోడ్ చేయాలని తెలిపారు.ఇవే రసీదులను,ధ్రువపత్రాలను రాష్ట్ర హజ్ కమిటీలకు సమర్పించడం తప్పనిసరి అని మంత్రి వెల్లడించారు. యాత్రికులు తమ ఒరిజినల్ ప్రాథమిక వైద్య పరీక్ష, శారీరక దృఢత్వ ధ్రువీకరణ సర్టిఫికెట్, సంబంధిత వైద్య పరీక్షల నివేదికలను భద్రంగా ఉంచుకోవాలని మంత్రి తెలిపారు.హజ్ యాత్రకు ముందు జరిగే స్టేజ్-2 వైద్య పరీక్షలు, వ్యాక్సినేషన్ సమయంలో వాటిని సమర్పించాల్సి ఉంటుందని తెలిపారు.హజ్-2027 యాత్రికులకు అవసరమైన వైద్య పరీక్షలు సకాలంలో పూర్తయ్యేలా సంబంధిత అధికారులు, జిల్లా వైద్య ఆరోగ్య శాఖ అధికారులు, జిల్లా హజ్ సొసైటీ మరియు రాష్ట్ర హజ్ కమిటీలు సమన్వయంతో పూర్తి చేయాలని మంత్రి ఫరూక్ ఆదేశించారు.




## ప్రజలను జాగృతం చేసే పాత్ర మీడియాదే

### భర్తీ శ్రమజీవి పత్రకార్ సంఘ్ సమావేశంలో ఎమ్మెల్యే గంటా

**భీమిలి, సెప్టెంబర్ 16, జయ జయహే**

సమాజంలో అసమానతలు తొలగించి ప్రజలను జాగృతం చేయడంలో మీడియా ప్రధాన భూమిక పోషిస్తోందని భీమిలి ఎమ్మెల్యే గంటా శ్రీనివాసరావు తెలిపారు. భీమిలి ఉమర్ ఆలీషా ఆశ్రమంలో బుధవారం జరిగిన భర్తీ శ్రమజీవి పత్రకార్ సంఘ్ (బి.ఎస్.పి.ఎస్.) 13 వ వార్షికోత్సవానికి ఆయన ముఖ్యఅతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ జర్నలిస్టుల వృత్తి జీవితం కత్తి మీద సాములా మారిందని, వారిపై దాడులకు సైతం విద్రోహ శక్తులు తెగబడుతున్నారని పేర్కొన్నారు. ప్రజాస్వామ్య పరిరక్షణలో శాసన, కార్యనిర్వాహక, న్యాయ వ్యవస్థలతో పాటు మీడియా విశేష కృషి చేస్తోందని, నైతిక విలువలు కాపాడుతూ ముందుకు వెళ్లాలని జర్నలిస్టులకు సూచించారు. భాగల్ పూర్ లో పోలీసుల క్రూరత్వంపై పాత్రికేయుడు అరుణ్ శౌరీ కథనాలు ప్రభుత్వాన్ని కదిలించాయన్నారు. రాజకీయాల్లోకి రాకముందు రెండేళ్లు డెక్కన్ క్రానికల్ లో పనిచేసిన సమయంలో తాను జర్నలిజానికి చాలా దగ్గరగా ఉన్నానని వెల్లడించారు. కార్యక్రమంలో ఆధ్యాత్మికవేత్త ఉమర్ అలీషా, జోనల్ కమిషనర్ ఎం. విజయ్ కుమార్, బిల్డర్స్ అసోసియేషన్ ఆఫ్ ఇండియా ట్రస్టీ చెరువు రామకోటయ్య, జెడ్పీటీసీ గాడు వెంకటప్పడు, బి.ఎస్.పి.ఎస్. రాష్ట్ర అధ్యక్షుడు సూరంపూడి వీరభద్రరావు, డాక్టర్ జ్యోత్స్న తదితరులు పాల్గొన్నారు.



## క్రైస్తవుల సమస్యలపై జగన్‌తో

# జాన్ వెస్లీ భేటీ

### పలు కీలక అంశాలపై మాజీ ముఖ్యమంత్రికి వినతి

**తాడేపల్లి, సెప్టెంబర్ 16, జయ జయహే**

క్రైస్తవ మైనారిటీలకు సంబంధించిన పలు సమస్యలపై వైఎస్సార్‌సీపీ క్రిస్టియన్ మైనారిటీ సెల్ రాష్ట్ర అధ్యక్షులు జాన్ వెస్లీ మాజీ ముఖ్యమంత్రి, వైఎస్సార్‌సీపీ అధ్యక్షులు వైయస్ జగన్మోహన్ రెడ్డితో సమావేశమయ్యారు. బుధవారం తాడేపల్లిలోని మాజీ ముఖ్యమంత్రి క్యాంప్ కార్యాలయంలో ఈ భేటీ జరిగింది.ఈ సందర్భంగా రాష్ట్రంలోని క్రైస్తవ సమాజం ఎదుర్కొంటున్న వివిధ సమస్యలను జాన్ వెస్లీ మాజీ ముఖ్యమంత్రి వైయస్ జగన్‌మోహన్ రెడ్డి దృష్టికి తీసుకెళ్లినట్లు తెలిపారు. క్రైస్తవ మైనారిటీల సంక్షేమం, వారి హక్కులు, సామాజికంగా ఎదురవుతున్న సమస్యలు, పలు వర్గాలకు అందాల్సిన ప్రభుత్వ సహాయం తదితర అంశాలపై సమావేశంలో చర్చ జరిగినట్లు పేర్కొన్నారు.క్రైస్తవ సమాజానికి సంబంధించిన సమస్యల పరిష్కారానికి ప్రభుత్వం నుంచి తగిన చర్యలు తీసుకునేలా కృషి చేయాలని జాన్ వెస్లీ కోరినట్లు సమాచారం. ముఖ్యంగా క్రైస్తవ మైనారిటీల సంక్షేమానికి సంబంధించిన అంశాలను ప్రాధాన్యతతో పరిశీలించాల్సిన అవసరం ఉందని ఆయన తెలిపారురాష్ట్రంలోని క్రైస్తవ సమాజానికి సంబంధించిన సమస్యలను పార్టీ అధినేత దృష్టికి తీసుకెళ్లడం ద్వారా వాటిపై భవిష్యత్‌లో మరింత విస్తృతంగా చర్చించి, అవసరమైన కార్యాచరణ రూపొందించేందుకు ఈ సమావేశం దోహదపడుతుందని జాన్ వెస్లీ పేర్కొన్నారు.

# వెన్నుపోటు పార్టీ.. వెన్నుపోటు పాలన పోస్టర్ ఆవిష్కరణ

### దక్షిణ నియోజకవర్గ వైసీపీ నేత వాసుపల్లి గణేష్ కుమార్

**విశాఖపట్నం, సెప్టెంబర్ 16, జయ జయహే**



రానున్న జీవీఎంసీ ఎన్నికల్లో కూటమి ప్రభుత్వ వెన్నుపోటు పాలనను ప్రజల్లో ఎండగట్టాలని మాజీ ఎమ్మెల్యే వాసుపల్లి గణేష్ కుమార్ పార్టీ శేణులకు పిలుపునిచ్చారు. ఆసీలమెట్ట పార్టీ కార్యాలయంలో వెన్నుపోటు పార్టీ.. వెన్నుపోటు పాలన పోస్టర్ను బుధవారం ఉదయం దక్షిణ వైసీపీ శ్రేణులతో కలిసి ఆయన ఆవిష్కరించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ ఎన్నికల ముందు సూపర్ సిక్స్, సూపర్ సెవెన్ అని మాయమాటలు చెప్పి అధికారంలోకి వచ్చిన చంద్రబాబు, పవన్ కల్యాణ్ లు ఇప్పుడు ప్రజలకు వెన్నుపోటు పొడుస్తున్నారు. ఇచ్చిన హామీలను తుంగలో తొక్కారు. విశాఖను పరిపాలన రాజధాని చేస్తామని, సౌత్ నియోజకవర్గాన్ని అభివృద్ధి చేస్తామని చెప్పి ఇప్పుడు విశాఖ ప్రజలను పూర్తిగా మర్చిపోయారు. సౌత్ నియోజకవర్గంలో గత వైసీపీ ప్రభుత్వంలో జరిగిన అభివృద్ధి పనులు, ఇప్పుడు కూటమి ప్రభుత్వం వాటిని ఎలా నిలిపివేసిందో ప్రతి ఇంటికి వెళ్లి చెప్పాలని సూచించారు. జీవీఎంసీ కౌన్సిల్ లో 54 ఎకరాల విలువైన భూములను ఎంపీ విద్యాసంస్థకు కట్టబెట్టే ప్రయత్నాన్ని అడ్డుకున్నది వైసీపీనే అని గుర్తు చేశారు. ప్రతి వార్డులో బూత్ కమిటీలను బలోపేతం చేసి, రాబోయే జీవీఎంసీ ఎన్నికల్లో సౌత్ లో వైసీపీ జెండా ఎగరాలని దిశానిర్దేశం చేశారు. ఈ సమావేశంలో వైసీపీ స్టేట్ జాయింట్ సెక్రటరీ లింగం శ్రీను, ఉత్తరాంధ్ర ఎస్సీ సెల్ వైస్ ప్రెసిడెంట్ చెన్నా జానకిరామ్, మాజీ కార్పొరేటర్లు జిల్లా మున్సిపల్ విభాగం ప్రెసిడెంట్ కోడిగుడ్ల పూర్ణిమ శ్రీధర్, తోట పద్మావతి, వార్డు అధ్యక్షులు నీలపు సర్వేశ్వరరెడ్డి, సనపల రవీంద్ర,వడ్డది దిలీప్, సకల భక్తుల ప్రసాద్, జిల్లా అనుబంధ సంఘాల ఉపాధ్యక్షులు,సౌత్ అనుబంధ సంఘాల ప్రెసిడెంట్లు, జిల్లా అనుబంధ సంఘాలు, వార్డ్ అనుబంధ సంఘాల అధ్యక్షులు, దక్షిణ వైసిపి సీనియర్ నేతలు కార్యకర్తలు పాల్గొన్నారు. దక్షిణ వైసిపి మాజీ కార్పొరేటర్లు, వార్డు అధ్యక్షులు, అనుబంధ సంఘాల అధ్యక్షులు, మహిళా నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## మునగపాక పోలీస్ స్టేషన్‌ను ఆకస్మికంగా తనిఖీ చేసిన జిల్లా ఎస్పి

**మునగపాక, సెప్టెంబర్ 16, జయ జయహే:**



అనకాపల్లి జిల్లా ఎస్పీ తుహిన్ సిన్హా మునగపాక పోలీస్ స్టేషన్‌ను ఆకస్మికంగా సందర్శించి, తనిఖీలు నిర్వహించారు. ఈ సందర్భంగా స్టేషన్‌లోని సాధారణ డైరీ, క్రైమ్ రికార్డులు, పెండింగ్ కేసుల దస్త్రాలు, రిసెప్షన్ నిర్వహణ, ఆయుధాగారంతో పాటు పరిసరాల పరిశుభ్రతను ఆయన క్షుణ్ణంగా పరిశీలించారు. ఈ తనిఖీల్లో మునగపాక ఎస్సై పి.ప్రసాదరావు మరియు స్టేషన్ సిబ్బంది పాల్గొన్నారు. అనంతరం ఎస్పీ పోలీసు సిబ్బందికి ఆదేశాలు జారీ చేశారు. బాధితులతో స్నేహపూర్వక ప్రవర్తన:న్యాయం కోసం పోలీస్ స్టేషన్‌కు వచ్చే ఫిర్యాదుదారులతో గౌరవంగా, బాధ్యతాయుతంగా వ్యవహరించాలని, వారి సమస్యలను త్వరితగతిన పరిష్కరించి న్యాయం చేయాలని స్పష్టం చేశారు. పెండింగ్‌లో ఉన్న కేసులను త్వరితగతిన పరిష్కరించాలని, నాన్-బెయిలబుల్ వారెంట్ల అమలుపై ప్రత్యేక దృష్టి సారించాలని ఆదేశించారు గ్రామాల్లో రాత్రిపూట గస్తీని (బీట్ సిస్టమ్) ముమ్మరం చేయాలని, ప్రధాన కూడళ్లలో సీసీ కెమెరాల నిఘాను పెంచాలని తెలిపారు.గంజాయి, నాటుసారా, అక్రమ మద్యం రవాణా, పేకాట వంటి చట్టవ్యతిరేక కార్యకలాపాలపై కఠిన చర్యలు తీసుకోవాలని హెచ్చరించారు. మహిళలు, చిన్నారుల రక్షణకు అత్యంత ప్రాధాన్యత ఇవ్వాలని, ‘శక్తి యాప్’ పట్ల ప్రజల్లో మరింత అవగాహన కల్పించాలని సూచించారు. విధుల నిర్వహణలో నిర్లక్ష్యం వహించకుండా, ప్రజలతో సత్సంబంధాలు కొనసాగిస్తూ పోలీస్ శాఖ గౌరవాన్ని మరింత పెంచాలని ఎస్పీ తుహిన్ సిన్హా సిబ్బందికి మార్గదర్శనం చేశారు.

# గంజాయి నిర్మూలనకు కలిసికట్టుగా పోరాడుదాం

## విజయనగరం జిల్లా ఎస్పీ ఎ.ఆర్.దామోదర్

**విజయనగరం (జయ జయహే)**







యువతను మత్తులో ముంచి జీవితాలను నాశనం చేస్తున్న గంజాయి నిర్మూలనకు కలిసి పోరాడాలని విజయనగరం జిల్లా ఎ.ఆర్.దామోదర్ పేర్కొన్నారు. బుధవారం ఎస్.కోట పోలీసుల ఆధ్వర్యంలో స్థానిక వివేకానంద కళాశాల వద్ద గంజాయిపై అవగాహనలో బాగంగా నిర్వహించిన 3కే రన్ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ముందుగా వివేకానంద విగ్రహానికి పూల మాల వేసి నివాళులు అర్పించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ యువతే దేశానికి వెన్నుముకని వారు చెడు మార్గం వైపు వెళ్ళకుండా నిర్దిష్ట లక్ష్యాలను నిర్దేశించుకోవాలన్నారు. వాటిని చేరుకొని తల్లితండ్రులకు మంచి పేరు తీసుకురావాలని పిలుపునిచ్చారు. యువత గంజాయి, డ్రగ్స్ వంటి వ్యసనాలకులోనై జీవితాలను నాశనం చేసుకుట్నున్నారని తెలిపారు. గంజాయి మరియు డ్రగ్స్ జోలికి వెళ్తే జైలుకు పోవడం తప్పదని, ఎవరైనా గంజాయి వాడుతున్నట్టుగాని, అమ్ముతున్నట్టుగాని, తరలిస్తున్నట్టుగాని తెలిస్తే సమాచారాన్ని డయల్ 100 , 112 లేదా 1972కు సమాచారం అందించాలన్నారు. విద్యార్థులకు మహిళా చట్టాలు మరియు పోక్సో చట్టం వాటి శిక్షల గురించి వివరించి, మహిళలను గౌరవించడం మన సంప్రదాయమని తెలిపారు. ప్రతి మహిళ ఫోనులో శక్తి యాప్ ఉండాలని, ఆపద సమయంలో పోలీసుల సహాయం వెంటనే పొందవచ్చునని అన్నారు. అదే విధంగా ప్రతి వాహనదారుడు రోడ్డు ప్రమాదాల బారిన పడకుండా రక్షణ పొందాలని తెలిపారు. ప్రజలు సైబరు నేరాలపై అప్రమత్తంగా ఉండాలన్నారు .సైబర్ నేరాలపై 1930కు సమాచారాన్ని అందించాలన్నారు. అవగాహన కార్యక్రమంలో బాగంగా స్థానిక వివేకానంద కళాశాల వద్ద నుండి ఆర్.సి.ఎం. స్కూలు వరకు నిర్వహించిన 3కే రన్ ను జండా ఊపి ప్రారంభించారు.ఈ కార్యక్రమంలో విజయనగరం డిఎస్పీ ఎస్.రాఘవులు, ఎస్.కోట సిఐ వి.నారాయణమూర్తి, ఎస్సీ సిఐ ఎ.వి.లీలరావు, కళాశాల విద్యార్థులు, యువత, పోలీసు అధికారులు, సిబ్బంది అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

For a pure tomorrow..
జయహో



### ప్రకృతితో సమన్వయంతోనే
# వరదల నుండి రక్షణ

(ప్రతాప్)

బిహార్‌లో గంగా, గండక్, కోసి, బూఢీ గండక్, పున్‌పున్, ఘ్రాఘ్రా వంటి నదుల ఉద్ధృతి మరోసారి దేశం ముందు ఒక కీలక ప్రశ్నను నిలబెడుతోంది. వరదలను ప్రతిసారీ కేవలం ప్రకృతి వైపరీత్యంగా పరిగణించి సహాయక చర్యలతో సరిపెట్టుకోవాలా? లేక నదీ పరీవాహక ప్రాంతాల సమగ్ర నిర్వహణకు దీర్ఘకాలిక ప్రణాళిక రూపొందించాలా? ప్రస్తుత పరిస్థితులు రెండో మార్గమే శాశ్వత పరిష్కారానికి దారి చూపుతుందని స్పష్టం చేస్తున్నాయి.

వరదకు భారీ వర్షపాతం ఒక్కటే కారణం కాదు. ఎగువ ప్రాంతాల నుంచి ఒక్కసారిగా వచ్చే అధిక ప్రవాహాలు, నదుల్లో పేరుకుపోయే పూడిక, నదీ గర్భంలో నీటి నిల్వ సామర్థ్యం తగ్గడం, సహజ నీటి మార్గాల ఆక్రమణ, చెరువులు--తటాకాల కనుమరుగవడం, ముంపు ప్రాంతాల్లో నియంత్రణలేని నిర్మాణాలు---ఇవన్నీ కలిసినప్పుడు సాధారణ వర్షం కూడా తీవ్ర ముంపుగా మారే ప్రమాదం ఉంది. వాతావరణ మార్పుల నేపథ్యంలో వర్షపాతం నమూనాలు కూడా మరింత అనిశ్చితంగా మారుతున్నందున ఈ సవాలు భవిష్యత్తులో మరింత పెరగవచ్చు.

అందువల్ల వరద నిర్వహణను ఆనకట్టలు, కరకట్టల నిర్మాణానికే పరిమితం చేయకూడదు. నదీ పరీవాహక ప్రాంతాన్ని ఒక సమగ్ర వ్యవస్థగా చూడాలి. నదుల్లో పూడికను శాస్త్రీయంగా అంచనా వేసి అవసరమైన చోట తొలగించడం, పాత నీటి మార్గాలను పునరుద్ధరించడం, చెరువులు--తటాకాలను సంరక్షించడం, వర్షపు నీటిని సహజంగా భూమిలోకి ఇంకేలా చర్యలు తీసుకోవడం అత్యవసరం. నదికి నీరు మాత్రమే కాదు, ప్రవహించే స్థలం కూడా అవసరం అన్న వాస్తవాన్ని ప్రణాళికల్లో గుర్తించాలి.

ముంపు ప్రాంతాల్లో విచక్షణారహిత నిర్మాణాలు మరొక ప్రధాన సమస్య. నదీ పరీవాహక ప్రాంతాల ఆధారంగా ప్రమాద పటాలను రూపొందించి, అత్యంత ప్రమాదకర ప్రాంతాల్లో కొత్త నిర్మాణాలను నియంత్రించాలి. ఇప్పటికే నివసిస్తున్న ప్రజలకు పునరావాసం, సురక్షిత గృహాలు, జీవనోపాధి ప్రత్యామ్నాయాలు కల్పించాలి. ప్రజల భద్రతను అభివృద్ధికి వ్యతిరేకంగా కాకుండా, సుస్థిర అభివృద్ధిలో భాగంగా చూడాలి.

అత్యాధునిక వాతావరణ అంచనాలు, ఉపగ్రహ పరిశీలనలు, నదీ ప్రవాహ కొలతలు, కృత్రిమ మేధ ఆధారిత ముందస్తు అంచనాలను మరింత విస్తృతంగా ఉపయోగించాలి. ముఖ్యంగా హెచ్చరికలు జిల్లా కేంద్రాలకే పరిమితం కాకుండా గ్రామస్థాయికి వేగంగా చేరాలి. స్థానిక ప్రజలకు ముందస్తు హెచ్చరిక వచ్చిన వెంటనే ఎక్కడికి వెళ్లాలి, పశువులను ఎలా తరలించాలి, అత్యవసర సామగ్రిని ఎలా రక్షించుకోవాలి అనే అంశాలపై నిరంతర శిక్షణ అవసరం.

నదులకు సరిహద్దులు తెలియవు. అందువల్ల రాష్ట్రాల మధ్య, దేశాల మధ్య నదీజలాల సమాచారాన్ని సమయానుకూలంగా పంచుకునే సమన్వయ వ్యవస్థ బలోపేతం కావాలి. ముఖ్యంగా గంగా పరివాహక ప్రాంతంలో ఎగువ నుంచి దిగువ వరకు ఒకే నదీ వ్యవస్థగా ప్రణాళిక రూపొందించడం అవసరం.

అంతిమంగా మన దృక్పథమే మారాలి. "వరదలను పూర్తిగా ఆపాలి" అనే ఆలోచనకు బదులు "వరదల ప్రమాదాన్ని తగ్గిస్తూ, నదులతో సురక్షితంగా సహజీవనం చేయాలి" అనే విధానం అవసరం. నదులను కేవలం నీటిని తరలించే కాలువలుగా కాకుండా జీవావరణ వ్యవస్థలుగా గౌరవించాలి.

వరదలు ప్రతి సంవత్సరం మనకు ఒక హెచ్చరిక ఇస్తున్నాయి. ప్రకృతిని జయించాలనే ప్రయత్నం కంటే, ప్రకృతి స్వభావాన్ని అర్థం చేసుకుని అభివృద్ధిని దానికి అనుగుణంగా మలచుకోవడమే వివేకం. ఈసారి వరద నీరు తగ్గిపోయిన తర్వాత సమస్యను మర్చిపోకుండా, తదుపరి వర్షాకాలానికి ముందే శాస్త్రీయమైన, సమగ్ర నదీ నిర్వహణకు పునాది వేయాలి. వరదల నుంచి నిజమైన పాఠం నేర్చుకున్నప్పుడే నదులు విపత్తుకు ప్రతీకలు కాకుండా జీవనానికి భరోసాగా మారతాయి.




### డొక్కా సీతమ్మ సేవా స్ఫూర్తితో
# ఫుడ్ బ్యాంకు ఏర్పాటు

**విజయనగరం జిల్లా ఎస్పీ ఎ.ఆర్.దామోదర్**

విజయనగరం డొక్కా సీతమ్మ సేవా స్ఫూర్తితో ఫుడ్ బ్యాంకు ఏర్పాటు చేయడం అభినందనీయమని విజయనగరం జిల్లా ఎస్పీ ఎ.ఆర్.దామోదర్ కొనియాడారు . బుధవారం ఎస్.కోట పోలీస్ స్టేషన్ వద్ద స్థానిక స్వచ్ఛంద సంస్థలు ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన ఫుడ్ బ్యాంకును ప్రారంభించారు . ఈ సందర్భంగా అయన మాట్లాడుతూ పేదలు మరియు అవసరంలో ఉన్న వారికి ఆహారం అందించాలనే ఉద్దేశంతో వన్ మీల్, వన్ స్మైల్, వన్ ఫ్రిడ్జ్ అనే కాన్సెప్ట్ తో ఫుడ్ బ్యాంక్‌ను ఏర్పాటు చేయడం స్ఫూర్తిదాయకమన్నారు. సమాజంలో ఆకలితో ఉన్న వారికి సహాయం చేయడం ప్రతి ఒక్కరి సామాజిక బాధ్యతని గుర్తుచేశారు. ఆంధ్రా అన్నపూర్ణ, డొక్కా సీతమ్మ సేవా స్ఫూర్తిని ఆదర్శంగా తీసుకుని ఏర్పాటు చేసిన ఫుడ్ బ్యాంక్ నిరంతరం ఆహార సహాయం అందించేలా ఉంటుందన్నారు . ఆహారాన్ని వృథా చేయకుండా, మిగిలిన ఆహారాన్ని అవసరమైన వారికి అందించేలా ప్రజలు మరియు దాతలు సహకరించాలని సూచించారు. ఈ కార్యక్రమంలో విజయనగరం డిఎస్పీ ఎస్.రాఘువులు, ఎస్.కోట సిఐ వి.నారాయణమూర్తి, ఎస్బీ సిఐ ఎ.వి.లీలరావు, స్వచ్ఛంద సంస్థల ప్రతినిధులు మరియు ఇతర సిబ్బంది పాల్గొన్నారు.

### బ్రిక్స్ దాటి.. ప్రపంచాన్ని
# నడిపించే శక్తిగా భారత్!

(ప్రతాప్)

**ప్రపంచ వ్యవస్థలో భారత్ ప్రాధాన్యం రోజురోజుకూ పెరుగుతోంది. ఆర్థిక శక్తి, సాంకేతిక సామర్థ్యం, యువ జనాభా, వ్యూహాత్మక దౌత్యం, ప్రజాస్వామ్య విలువలు---ఈ సమస్త బలాలు భారత్‌ను కొత్త ప్రపంచ క్రమంలో కీలక శక్తిగా నిలబెడుతున్నాయి. న్యూఢిల్లీలో జరిగిన బ్రిక్స్ శిఖరాగ్ర సమావేశం ఈ పరిణామానికి మరో స్పష్టమైన సంకేతం. ప్రపంచ దక్షిణ దేశాల ఆకాంక్షలకు భారత్ ఒక విశ్వసనీయ వేదికగా, సమర్థవంతమైన స్వరంగా ఎదుగుతోంది.**



బ్రిక్స్ ఇప్పుడు ప్రపంచ ఆర్థిక వ్యవస్థలో గణనీయమైన వాటాను కలిగిన సమూహంగా మారింది. ప్రపంచ జనాభాలో దాదాపు సగభాగానికి ప్రాతినిధ్యం వహిస్తున్న ఈ వేదిక, అభివృద్ధి చెందుతున్న దేశాల ప్రయోజనాలను అంతర్జాతీయ స్థాయిలో మరింత బలంగా వినిపించే అవకాశాన్ని కల్పిస్తోంది. ఈ వేదికలో భారత్ పోషిస్తున్న పాత్ర కేవలం సభ్యదేశంగా ఉండటానికి పరిమితం కాదు. సంభాషణ, సహకారం, సమానత్వం ఆధారంగా ప్రపంచ వ్యవస్థను తీర్చిదిద్దే దిశగా భారత్ తన నాయకత్వాన్ని విస్తరిస్తోంది.

దశాబ్దాలుగా ప్రపంచ ఆర్థిక, రాజకీయ నిర్ణయాలను ప్రభావితం చేస్తున్న అంతర్జాతీయ సంస్థల్లో అభివృద్ధి చెందుతున్న దేశాలకు మరింత సముచిత ప్రాతినిధ్యం కల్పించాలన్న ఆకాంక్ష బలపడుతోంది. ఐక్యరాజ్యసమితి భద్రతామండలి, అంతర్జాతీయ ద్రవ్య నిధి, ప్రపంచ బ్యాంకు వంటి సంస్థల్లో సంస్కరణలకు భారత్ నిరంతరం మద్దతు ఇస్తోంది. ప్రపంచ దక్షిణానికి న్యాయమైన ప్రాతినిధ్యం లభించాలన్న భారత వాదన ఇప్పుడు మరింత విస్తృత మద్దతును పొందుతోంది.

BRICS
INDIA 2026

బ్రిక్స్ ద్వారా భారత్ వాణిజ్యం, పెట్టుబడులు, ఆహార భద్రత, ఇంధన భద్రత, సాంకేతికత, కీలక ఖనిజాలు, సరఫరా వ్యవస్థలు వంటి రంగాల్లో సహకారానికి కొత్త అవకాశాలను సృష్టించగలదు. ముఖ్యంగా అభివృద్ధి చెందుతున్న దేశాలకు అందుబాటులో ఉండే సాంకేతిక పరిజ్ఞానం, డిజిటల్ మౌలిక వసతులు, ఆరోగ్య సేవలు, వ్యవసాయ సాంకేతికత వంటి రంగాల్లో భారత అనుభవం ఎంతో విలువైనది.

సాంకేతిక రంగంలో భారత్ సాధించిన పురోగతి ప్రపంచ దృష్టిని ఆకర్షిస్తోంది. డిజిటల్ ప్రజా మౌలిక వసతులు, అంతరిక్ష పరిశోధన, కృత్రిమ మేధ, ఔషధ పరిశ్రమ, పునరుత్పాదక ఇంధనం, అంకుర పరిశ్రమలు వంటి రంగాల్లో భారత సామర్థ్యం అంతర్జాతీయ భాగస్వామ్యాలకు కొత్త మార్గాలను తెరుస్తోంది. భారత డిజిటల్ పరిష్కారాలు ఇతర అభివృద్ధి చెందుతున్న దేశాలకు కూడా ఆదర్శంగా నిలుస్తున్నాయి.

అంతర్జాతీయ సంబంధాల్లోనూ భారత్ సమతుల్యమైన, స్వతంత్ర దౌత్య విధానాన్ని కొనసాగిస్తోంది. అమెరికా, రష్యా, చైనా, యూరప్, పశ్చిమ ఆసియా, ఆఫ్రికా, ఆగ్నేయాసియా దేశాలతో సంబంధాలను విస్తరించుకుంటూ, ప్రతి దేశంతో పరస్పర ప్రయోజనాల ఆధారంగా సహకారాన్ని పెంచుతోంది. ఎవరితోనూ విభేదాలను పెంచుకోవడం కాదు; అందరితోనూ సహకారాన్ని పెంచుకోవడం భారత దౌత్య ప్రత్యేకతగా నిలుస్తోంది.

భారత్ బలం కేవలం దౌత్యంలోనే కాదు. విశాలమైన దేశీయ మార్కెట్, యువశక్తి, వేగంగా అభివృద్ధి చెందుతున్న ఆర్థిక వ్యవస్థ, ప్రపంచ స్థాయి నిపుణులు, పారిశ్రామిక సామర్థ్యం---ఇవన్నీ కలిసి భారత భవిష్యత్తుకు బలమైన పునాదిని నిర్మిస్తున్నాయి. దేశీయంగా పెరుగుతున్న ఈ శక్తి అంతర్జాతీయంగా భారత ప్రభావాన్ని మరింత విస్తరించగలదు.

ప్రపంచ దక్షిణ దేశాలకు భారత్ అందించగల మరో గొప్ప బలం సామర్థ్య భాగస్వామ్యం. ఆరోగ్యం, విద్య, వ్యవసాయం, డిజిటల్ సాంకేతికత, విపత్తు నిర్వహణ, స్వచ్ఛ ఇంధనం, నైపుణ్యాభివృద్ధి వంటి రంగాల్లో భారత అనుభవాన్ని ఇతర దేశాలతో పంచుకోవడం ద్వారా దీర్ఘకాలిక భాగస్వామ్యాలను నిర్మించవచ్చు. అభివృద్ధిని తనకే పరిమితం చేసుకోకుండా ఇతర దేశాలతో పంచుకోవాలన్న దృక్పథం భారత నాయకత్వానికి ప్రత్యేకమైన విశ్వసనీయతను అందిస్తుంది.

బ్రిక్స్ భారత్‌కు ఒక అంతిమ గమ్యం కాదు. అది భారత ప్రపంచ దృష్టిని విస్తరించే ఒక శక్తివంతమైన వేదిక. ప్రపంచాన్ని విభజించే శక్తిగా కాకుండా, ప్రపంచాన్ని కలిపే శక్తిగా భారత్ ఎదగగలదు. సమానత్వం, సహకారం, శాంతి, సుస్థిర అభివృద్ధి, సాంకేతిక భాగస్వామ్యం అనే విలువలతో కొత్త ప్రపంచ వ్యవస్థ నిర్మాణంలో భారత్ కీలక పాత్ర పోషించగలదు.

బ్రిక్స్ వేదికపై భారత్ స్వరం వినిపిస్తోంది. ఇక ఆ స్వరం ప్రపంచ నిర్ణయాలను ప్రభావితం చేసే స్థాయికి ఎదగాల్సిన సమయం వచ్చింది. ఆర్థిక శక్తిని దౌత్య శక్తిగా, సాంకేతిక సామర్థ్యాన్ని ప్రపంచ భాగస్వామ్యంగా, యువశక్తిని భవిష్యత్తు నాయకత్వంగా మార్చగలిగితే---బ్రిక్స్‌కు నాయకత్వం వహించే భారత్ మాత్రమే కాదు, కొత్త ప్రపంచ క్రమానికి దిశానిర్దేశం చేసే భారత్ ప్రపంచానికి కనిపిస్తుంది. ఇదే నూతన భారతం యొక్క తదుపరి మహత్తర అడుగు.

# పరీక్షలు నిల్.. క్లెయిమ్‌లు కోట్లలో

**రూ.620 కోట్ల చెల్లింపులు.. అమెరికా అధికారుల వేటలో ఖదీర్**

**హైదరాబాద్‌లో వున్నాడని అనుమానాలు**

**జల్లెడ పడుతున్న ధికారులు**

(ప్రతాప్)




అమెరికాలోని ప్రభుత్వ ఆరోగ్య బీమా వ్యవస్థను కుదిపేసిన భారీ మోసం కేసు ఇప్పుడు హైదరాబాద్ వైపు దృష్టి మళ్లించింది. టెక్సాస్‌లో జన్యు పరీక్షల ప్రయోగశాలను నిర్వహిస్తూ కోట్ల డాలర్ల విలువైన తప్పుడు మెడికేర్ క్లెయిమ్‌లు సమర్పించినట్లు ఆరోపణలు ఎదుర్కొంటున్న భారతీయ పౌరుడు ఖదీర్ ఖాన్ మహమ్మద్ కోసం అమెరికా అధికారులు గాలిస్తున్నారు. అమెరికా ఆరోగ్య, మానవ సేవల శాఖ ఇన్‌స్పెక్టర్ జనరల్ కార్యాలయం ఆయనను పరారీలో ఉన్న నిందితుడిగా పేర్కొంటూ, ఆయన హైదరాబాద్‌లో ఉండవచ్చని వెల్లడించింది. దీంతో అంతర్జాతీయ స్థాయిలో నమోదైన ఈ కేసులో హైదరాబాద్ పేరు కూడా కీలకంగా మారింది.

కథ టెక్సాస్‌లోని రిచర్డ్‌సన్ నగరంలో ఉన్న అమెరికన్ ప్రీమియర్ ల్యాబ్స్ ఎల్‌ఎల్‌సీతో మొదలైంది. ఆ సంస్థ యజమాని అయిన మహమ్మద్ 2023 ఆగస్టు నుంచి 2024 అక్టోబర్ మధ్యకాలంలో జన్యు పరీక్షలకు సంబంధించిన సుమారు 93 మిలియన్ డాలర్ల తప్పుడు క్లెయిమ్‌లను మెడికేర్‌కు సమర్పించినట్లు అమెరికా అధికారులు ఆరోపించారు. వాటిలో కనీసం 65 మిలియన్ డాలర్లను మెడికేర్ చెల్లించినట్లు అధికారిక రికార్డులు చెబుతున్నాయి.

ఇక్కడే కేసులోని కీలక అంశం బయటపడింది. అధికారులు చెబుతున్న వివరాల ప్రకారం, మహమ్మద్ తన ల్యాబ్ ద్వారా క్లెయిమ్‌లు సమర్పించేందుకు కొంతమంది వైద్యుల వ్యక్తిగత గుర్తింపు సమాచారాన్ని వారి అనుమతి లేకుండా ఉపయోగించినట్లు ఆరోపణలు ఉన్నాయి. ఆ వైద్యులకు సంబంధం లేని మెడికేర్ లబ్ధిదారుల పేర్లతో జన్యు పరీక్షలకు సంబంధించిన క్లెయిమ్‌లు సమర్పించినట్లు దర్యాప్తులో పేర్కొన్నారు. ఈ పరీక్షలను ఆ వైద్యులు ఆదేశించలేదని, లబ్ధిదారుల వైద్య చికిత్సలో అవి ఉపయోగించలేదని అమెరికా అధికారులు ఆరోపించారు.

మోసం ఎంత వేగంగా సాగిందో మరో విషయం వెల్లడిస్తుంది. కేవలం ఒకే పది రోజుల వ్యవధిలో సుమారు 13 మిలియన్ డాలర్ల అనుమానిత క్లెయిమ్‌లకు మెడికేర్ చెల్లింపులు జరిగినట్లు అధికారులు తెలిపారు. దర్యాప్తు సమయంలో మహమ్మద్ నియంత్రణలో ఉన్న బ్యాంకు ఖాతాల నుంచి దాదాపు 6 మిలియన్ డాలర్లను స్వాధీనం చేసుకున్నారు.

కేసు బయటపడిన తరువాత అమెరికా అధికారులు మహమ్మద్‌పై ఆరోగ్య సంరక్షణ మోసం ఆరోపణలతో చర్యలు చేపట్టారు. అనంతరం ఆయనను ఫెడరల్ ఫ్యూజిటివ్ జాబితాలో చేర్చారు. అమెరికా ఆరోగ్య శాఖ అధికారిక ఫ్యూజిటివ్ పేజీలో ఆయన సాధ్యమైన ప్రదేశంగా హైదరాబాద్‌ను పేర్కొనడం ఇప్పుడు ఈ కేసుకు కొత్త మలుపు ఇచ్చింది.

అయితే ఒక విషయం స్పష్టంగా గుర్తుంచుకోవాలి. మహమ్మద్‌పై ఉన్నవి ఆరోపణలు మాత్రమే; కోర్టులో నేరం నిరూపితమయ్యే వరకు ఆయనను దోషిగా పరిగణించలేమని అమెరికా న్యాయవ్యవస్థ సూత్రం చెబుతోంది. ప్రస్తుతం అమెరికా దర్యాప్తు సంస్థలు ఆయన ఆచూకీ కోసం ప్రయత్నిస్తున్నాయి.

ఈ కేసు ఒక వ్యక్తి ఆరోపణలకు మాత్రమే పరిమితం కాదు. కోట్ల డాలర్ల విలువైన ఆరోగ్య బీమా క్లెయిమ్‌లు ఎంత వేగంగా వ్యవస్థలోకి ప్రవేశించగలవు, వ్యక్తిగత గుర్తింపు సమాచారాన్ని దుర్వినియోగం చేస్తే ప్రజా నిధులకు ఎలాంటి నష్టం వాటిల్లవచ్చో ఇది ప్రశ్నిస్తోంది. ఆరోగ్య రంగంలో డిజిటల్ లావాదేవీలు పెరుగుతున్న నేపథ్యంలో గుర్తింపు ధ్రువీకరణ, వైద్యుల సమ్మతి, పరీక్షల వాస్తవికతను నిర్ధారించే వ్యవస్థలు మరింత బలపడాల్సిన అవసరాన్ని కూడా ఈ ఘటన గుర్తుచేస్తోంది.

రూ.620 కోట్లకు సమానమైన వి65 మిలియన్ల వాస్తవ చెల్లింపులు ఒకవైపు ఉంటే, వాటికి దారితీసిన వి93 మిలియన్ల తప్పుడు క్లెయిమ్‌ల ఆరోపణలు మరోవైపు ఉన్నాయి. ఇప్పుడు కేసు మరో కీలక దశలోకి ప్రవేశించింది. అమెరికా అధికారుల రికార్డుల్లో హైదరాబాద్ సాధ్యమైన ఆచూకీగా నమోదైంది. ఈ నేపథ్యంలో ప్రశ్న ఒక్కటే---కోట్ల డాలర్ల మెడికేర్ మోసం ఆరోపణలను ఎదుర్కొంటున్న ఈ నిందితుడి ఆచూకీ హైదరాబాద్‌లో నిజంగానే దొరుకుతుందా?

ఇది కేవలం అమెరికా ప్రభుత్వ నిధుల వ్యవహారం కాదు. ప్రజల ఆరోగ్య భద్రత కోసం ఉద్దేశించిన వ్యవస్థలో ఒక చిన్న లోపం కూడా ఎంత పెద్ద ఆర్థిక మోసానికి దారితీయగలదో ఈ కేసు చూపిస్తోంది. తప్పుడు క్లెయిమ్‌ల వెనుక ఉన్న వ్యవస్థను ఛేదించడం, డబ్బు ప్రవాహాన్ని గుర్తించడం, సంబంధిత వ్యక్తుల పాత్రను చట్టపరంగా నిర్ధారించడం ఇప్పుడు దర్యాప్తు సంస్థల ముందున్న అసలు సవాలు. కోట్ల డాలర్ల ఆరోపణలతో పరారీలో ఉన్న వ్యక్తి ఎక్కడున్నాడన్న ప్రశ్నకు సమాధానం దొరికే వరకు ఈ కేసు ముగిసినట్లుకాదు. హైదరాబాద్ పేరు అమెరికా అధికారిక రికార్డుల్లోకి వచ్చేసింది; ఇక మిగిలింది ఆచూకీ వెనుక ఉన్న వాస్తవాన్ని వెలికితీయడమే

# తండ్రి జ్ఞాపకం గుండెల్లో...సేవా సంకల్పం చేతుల్లో ...!






## 2019 నుంచీ తండ్రి జ్ఞాపకాలతో నిరంతర సేవా కార్యక్రమాలు

### విజయ దుర్గ యూత్ సొసైటీ విజయ పయనం

**విజయనగరం, సెప్టెంబర్ 16, జయ జయహే :**

తండ్రి జ్ఞాపకం అంటే ఓ జ్ఞాపకచిత్రం కాదు...మనసులో ఎప్పటికీ చెరిగిపోని ఓ వెలుగు. ఆ వెలుగును తన గుండెల్లో దాచుకుని, ఆ జ్ఞాపకాన్నే సమాజ సేవకు దారిచూపే దీపంగా మార్చుకున్నారు విజయ దుర్గ యూత్ సొసైటీ వ్యవస్థాపక అధ్యక్షురాలు కేశవపట్నం చంద్రిక. తండ్రి దుర్గారావు అకాల మరణం ఆమె జీవితంలో ఓ మౌనవేదన. కానీ ఆ బాధను తనలోనే దాచుకోకుండా...తండ్రి జ్ఞాపకాలను సేవా కార్యక్రమాలుగా మార్చి, అవసరం ఉన్న ప్రతి ఒక్కరిలో తన తండ్రిని చూసుకుంటున్నారు. ఐదేళ్లుగా తన సొంత నిధులతో సేవా కార్యక్రమాలు నిర్వహిస్తూ, "మన కోసం మనం కాదు... మన చుట్టూ ఉన్నవారి కోసం కూడా" అనే ఆలోచనకు ఆచరణ రూపం ఇస్తున్నారు. రక్తదానం...అనేది ఓ అపరిచితుడి ప్రాణానికి పరిచయమయ్యే మానవత్వం. ఈ భావనతో విజయ దుర్గ యూత్ సొసైటీ ఇప్పటివరకు 10 రక్తదాన శిబిరాలు నిర్వహించి, దాదాపు వెయ్యి యూనిట్ల రక్తాన్ని సేకరించి....ఎక్కడో ఓ ఆసుపత్రిలో ప్రాణం కోసం పోరాడుతున్న వ్యక్తికి...ఈ రక్తపు చుక్కలు ఆశాకిరణాలుగా కొత్త జీవితాన్ని ప్రసాదించడంలో సొసైటీ పనితీరు అసాధారణం. సేవకు రక్తదానంతోనే పరిమితం కాకుండా...ఉచిత వైద్య శిబిరాలు, విద్యార్థుల కోసం క్రీడా కార్యక్రమాలు, మహిళా సాధికారతపై అవగాహన, శక్తి యాప్‌పై ప్రచారం, రోడ్డు భద్రతపై అవగాహన కార్యక్రమాలు, అన్నదానం, చలికాలంలో నిరాశ్రయులకు బెడ్‌షీట్ల పంపిణీ...ఇలా సమాజంలోని వివిధ వర్గాల అవసరాలను గుర్తిస్తూ విజయ దుర్గ యూత్ సొసైటీ తన సేవా ప్రస్థానాన్ని కొనసాగిస్తోంది. ఒక చేతిలో సేవ...మరో చేతిలో మానవత్వం...గుండెల్లో తండ్రి జ్ఞాపకం...అడుగుల్లో సమాజం పట్ల బాధ్యత...ఇదే విజయ దుర్గ యూత్ సొసైటీ ప్రయాణం. తండ్రి కోసం చేసే పూజకు పూలు అవసరం కావచ్చు...కానీ తండ్రి జ్ఞాపకాన్ని నిలబెట్టే సేవకు మనసు ఉంటే చాలని చంద్రిక నిరూపిస్తున్నారు. మరెందరికో ఆదర్శంగా నిలుస్తున్నారు. అందుకే చంద్రికకు సేవ ఒక కార్యక్రమం కాదు...ఒక భావోద్వేగం...ఒక బాధ్యత...ఒక జీవన విధానం....తండ్రి దుర్గారావును కోల్పోయిన బాధను సమాజానికి అందించే సహాయంగా మార్చుకుంటూ, ప్రతి సేవా కార్యక్రమంలోనూ తండ్రి రూపాన్ని చూసుకుంటున్న చంద్రిక..."నా తండ్రి నాతో లేకపోయినా...నేను చేసే సేవలో ఆయన నాతోనే ఉన్నారు" అనే భావనకు ప్రతిరూపంగా నిలుస్తున్నారు. ఒక కుటుంబాన్ని ప్రేమించడం గొప్పదే...కానీ





ఆ ప్రేమను సమాజం మొత్తానికి పంచడం మరింత గొప్పది. దుర్గారావు జ్ఞాపకాలు...చంద్రిక సేవలుగా మారాయి. చంద్రిక సేవలు...ఎంతోమంది జీవితాల్లో వెలుగులుగా మారుతున్నాయి. ఇది కేవలం ఓ యువజన సంఘం సేవా కథ కాదు...ఓ కూతురు తన తండ్రికి ఇస్తున్న వినూత్న నివాళి. "జ్ఞాపకాల్లో తండ్రి...సేవల్లో ఆయన స్పర్శ...ప్రతి మంచి పనిలో ఓ చిరునవ్వు...అదే విజయ దుర్గ యూత్ సొసైటీ!" పయనం. అందుకే విజయనగరంలో ఆమె తలపెట్టే ప్రతీ కార్యక్రమం విజయవంతమవుతోంది. అందుకు జిల్లా యంత్రంగమంతా తోడ్పాటునందిస్తోంది.

**నాన్నకు చేసే సేవ ఇది..!**

మా నాన్న కేశవపట్నం దుర్గారావు 2018లో మృతి చెందారు. ఆయన జ్ఞాపకమే లక్ష్యంగా అప్పటి నుంచీ సేవా కార్యక్రమాల ద్వారా సేవా సుమాంజలి ఘటిస్తున్నాను. ప్రతీ నెలా ఏదో సేవ కార్యక్రమం చేపడుతూనే ఉంటాను. సొసైటీ మాత్రం 2021లో రిజిస్ట్రేషన్ చేయించాను. అధికారికంగా అయిదేళ్లు నిండినట్టుగా ఇటీవల వార్షికోత్సవం విజయనగరంలోని హనుమాన్ జంక్షన్ దరి ఎస్‌బీఐ వద్ద నిర్వహించిన వార్షికోత్సవంలో సీఐ ఛౌదరి, అడ్వకేట్ అంజనీకుమార్‌లు పాల్గొని సేవలను కొనియాడిన తీరు మరిన్ని సేకా కార్యక్రమాల నిర్వహణకు బీజం వేసినట్టయ్యింది. ప్రతీ కార్యక్రమం విజయవంతం చేయడంలో నా తండ్రి...ఆ దైవం సహకరిస్తున్నారని భావిస్తున్నాను. మరిన్ని కార్యక్రమాలు చేసేందుకు అవసరమైన శక్తిని ప్రసాదించాలని కోరుకుంటున్నాను.

కేశవపట్నం చంద్రిక, వ్యవస్థాపక అధ్యక్షురాలు, విజయ దుర్గా యూత్ సొసైటీ.



## ఎం కృష్ణాపురంలో పోషణ మాస ఉత్సవాలు

**మాడుగుల సెప్టెంబరు 16 జయ జయహే**

మాడుగుల మండలం ఎం కృష్ణాపురం అంగన్వాడీ కేంద్రం లో బుధవారం పోషణ మాస ఉత్సవం కార్యక్రమాన్ని నిర్వహించారు. సిడిపిఓ జి ఎర్రయ్యమ్మ ముఖ్యఅతిధిగా హాజరై మాట్లాడుతూ తల్లులు కు పోషకాహారం పై అవగాహన కల్పించారు. గర్భిణీ బాలింతలు ,పిల్లల తల్లులు మిల్లెట్స్ తో తయారు చేసిన వంటకాలు ప్రదర్శించారు. మంచి ఆహారపు అలవాట్లు ద్వారా మంచి ఆరోగ్యం మన సొంతం అవుతుందని. పిల్లల సంరక్షణ గురించి వివరించారు. పి ఎం ఎం వి వై కి అర్హులైన గర్భిణిలు నమోదు చేసుకోవాలని చెప్పారు. పిల్లల్ని ప్రేమ పూరిత వాతావరణం లో పెంచాలని,3 ఏళ్ళు నిండిన పిల్లల్ని అంగన్వాడి కేంద్రానికి పంపించాలని పోషకాహారం తో పాటు ఆట పాటలతో విద్య అందిస్తామని చెప్పారు. చిరుధాన్యాల ప్రాముఖ్యత వివరించారు.తాజా ఆకుకూరలు,పండ్లు, గుడ్లు,పాలు, గింజలు,పప్పులు ,చిరు ధాన్యాలు మొదలగు వాటిని తినడం ద్వారా శరీరానికి కావలసిన పోషక విలువలు అందుతాయన్నారు. తల్లులు దివ్య,కుందన వాళ్ల అభిప్రాయాలు వ్యక్తం చేశారు ప్రోటీన్స్ ఎక్కువ గా ఉన్న ఆహారాన్ని పిల్లలకు పెడుతున్నారని చెప్పారు. ఈ కార్యక్రమంలో సూపర్వైజర్ రమణి అంగన్వాడి టీచర్ సూర్యదేముడు తల్లులు పాల్గొన్నారు.

### ప్రతి ఇంటా ఆశీర్వాద దీపం..

## మోదీకి జన్మదిన కానుక

**రాజమహేంద్రవరం,: జయ జయహే:**



సెప్టెంబర్ 16:ప్రజా సేవలో ప్రధానమంత్రి నరేంద్ర మోదీ సుదీర్ఘ ప్రస్థానానికి గుర్తుగా, ఆయన జన్మదినం సందర్భంగా రాజమండ్రి పార్లమెంట్ జిల్లా పరిధిలోని ప్రతి ఇంటి నుంచి ఆశీర్వాదం అందించాలని సేవా సంకల్ప ఉత్సవ అభియాన్ జిల్లా కో-కన్వీనర్ పన్నాల లక్ష్మీ సంతోషి పిలుపునిచ్చారు. సెప్టెంబర్ 17, గురువారం ప్రధానమంత్రి నరేంద్ర మోదీ జన్మదినాన్ని పురస్కరించుకుని ప్రతి ఇంటా 'ఆశీర్వాద దీపం' వెలిగించి మోదీ గారికి హృదయపూర్వక జన్మదిన శుభాకాంక్షలు తెలియజేయాలని ఆమె కోరారు. దేశ ప్రగతి, ప్రజల సంక్షేమం, అభివృద్ధి లక్ష్యాలతో సాగుతున్న ప్రజా సేవా ప్రయాణానికి ప్రజల ఆశీస్సులు మరింత బలాన్ని చేకూరుస్తాయని అన్నారు. లక్ష్మీ సంతోషి మాట్లాడుతూ.."ప్రజా సేవను ధ్యేయంగా చేసుకుని దేశ అభివృద్ధి కోసం నిరంతరం కృషి చేస్తున్న ప్రధాని నరేంద్ర మోదీ గారికి ప్రతి కుటుంబం నుంచి ఆశీర్వాదం అందాలి. వికసిత్ భారత్ లక్ష్యంతో దేశాన్ని మరింత ముందుకు తీసుకెళ్లే సంకల్పానికి ప్రజల ఆశీస్సులు తోడుగా నిలవాలి. రాజమండ్రి పార్లమెంట్ జిల్లా పరిధిలో ప్రతి ఇంటా ఆశీర్వాద దీపం వెలిగించి మోదీ గారి జన్మదిన వేడుకల్లో భాగస్వాములు కావాలి" అని పిలుపునిచ్చారు. 25 ఏళ్ల ప్రజా సేవా ప్రయాణంలో దేశాభివృద్ధి, ప్రజల జీవితాల్లో మార్పు తీసుకురావడమే లక్ష్యంగా ముందుకు సాగుతున్న మోదీకి ఆయురారోగ్యాలు, దీర్ఘాయుష్షు కలగాలని ఆకాంక్షిస్తూ లక్ష్మీ సంతోషి హృదయపూర్వక జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు.

# ప్రపంచ ఓజోన్ దినోత్సవంపై అవగాహన కార్యక్రమం

**చోడవరం సెప్టెంబర్ 16 జయ జయహే**

చోడవరం ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో రసాయన శాస్త్ర విభాగం ఆధ్వర్యంలో బుధవారం ప్రపంచ ఓజోన్ దినోత్సవాన్ని పురస్కరించుకుని అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి కళాశాల ప్రిన్సిపాల్ డా. పి. కిరణ్ కుమార్ అధ్యక్షత వహించారు. ఈ సందర్భంగా ప్రిన్సిపాల్ డా. పి. కిరణ్ కుమార్ మాట్లాడుతూ, భూమిపై జీవరాశుల రక్షణలో ఓజోన్ పొర కీలక పాత్ర పోషిస్తుందని, ఓజోన్ పొరను కాపాడుకోవాల్సిన బాధ్యత ప్రతి ఒక్కరిపై ఉందని తెలిపారు. రసాయన శాస్త్ర విభాగాధిపతి డా. సి హెచ్ . ఎస్. అనురాధ కార్యక్రమం ఉద్దేశ్యాన్ని వివరిస్తూ, ఓజోన్ పొర క్షీణతకు కారణాలు, దాని ప్రభావాలు మరియు ఓజోన్ సంరక్షణకు తీసుకోవాల్సిన చర్యలపై విద్యార్థులకు అవగాహన కల్పించారు. అధ్యాపకులు డా. జె. లక్ష్మీ మంగమ్మ, జి. వెంకటేష్ ఓజోన్ పరిరక్షణ ఆవశ్యకతపై మాట్లాడారు. కోఆర్డినేటర్ ఎం. రాజేశ్వరరావు, అకడమిక్ కోఆర్డినేటర్ డా. మల్లిబాబు కూడా కార్యక్రమంలో ప్రసంగించి పర్యావరణ పరిరక్షణలో విద్యార్థుల పాత్రను వివరించారు. ఈ కార్యక్రమంలో అధ్యాపకులు రత్న భారతి, పద్మావతి, లక్ష్మి, షర్మిల, రాజు కుమార్, నారాయణరావు,




మాల్యాద్రి, సూర్యవతి తదితరులు పాల్గొన్నారు. విద్యార్థులు ఓజోన్ పొర, దాని ప్రాముఖ్యత, క్షీణతకు కారణాలు, పర్యావరణంపై ప్రభావాలు సంరక్షణ చర్యలపై వివిధ అంశాల్లో ప్రజెంటేషన్లు ఇచ్చారు.



## ఘనంగా రథోత్సవం

**చోడవరం సెప్టెంబర్ 16 జయ జయహే**

చోడవరం స్వయంభూ శ్రీ విఘ్నేశ్వర స్వామి వారి ఆలయంలో జరుగుతున్న గణపతి నవరాత్రి ఉత్సవాలలో భాగంగా మూడవ రోజు బుధవారం స్వామి వారి రథోత్సవ కార్యక్రమం ఘనంగా జరిగింది. ఉత్సవ గౌరవ అధ్యక్షులు శాసన సభ్యులు కే ఎస్ ఎం ఎస్ రాజు ఈ కార్యక్రమాన్ని ప్రారంభించగా, రథ నిర్మాణ దాతలు, మాజీ ఆలయ కమిటీ ధర్మకర్త సువ్వాడ విజయలక్ష్మి ఆధ్వర్యంలో పురవీధుల్లో స్వామివారిని ఊరేగించారు. ఈ కార్యక్రమంలో ఆలయ చైర్మన్ శ్రీనివాసు, ధర్మకర్తలు, కార్యనిర్వహణాధికారిణి, అర్చకులు కొడమంచిలి చలపతి, భక్తులు పాలకవర్గ సభ్యులు పాల్గొన్నారు.



## కందుకూరి వారి వీధిలో ఘనంగా శ్రీ వరసిద్ధి వినాయక ఉత్సవాలు

**నిడదవోలు జయ జయహే ప్రతినిధి:**

నిడదవోలు పట్టణంలోని కందుకూరి వారి వీధిలో శ్రీ వరసిద్ధి వినాయక ఉత్సవ కమిటీ ఆధ్వర్యంలో నాలుగో సంవత్సరం వినాయక చవితి ఉత్సవాలు భక్తిశ్రద్ధలతో ఘనంగా నిర్వహిస్తున్నారు. ఉత్సవాల్లో భాగంగా బుధవారం ప్రత్యేక పూజా కార్యక్రమాలను నిర్వహించారు. ఈ సందర్భంగా కల్యాణ గణపతి స్తోత్రం పారాయణంతో పాటు గణపతి పూజలను వేదమంత్రోచ్చారణల మధ్య భక్తిపూర్వకంగా నిర్వహించారు. అనంతరం భజన బృందం సభ్యులు భక్తి గీతాలు ఆలపించడంతో పరిసర ప్రాంతం ఆధ్యాత్మిక వాతావరణంతో నిండిపోయింది. పెద్ద సంఖ్యలో భక్తులు పాల్గొని స్వామివారిని దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఉత్సవాల సందర్భంగా భక్తులకు ఎటువంటి అసౌకర్యం కలగకుండా కమిటీ సభ్యులు ఏర్పాట్లను పర్యవేక్షిస్తున్నారు. ప్రతిరోజూ ప్రత్యేక పూజలు, భజనలు తదితర కార్యక్రమాలు నిర్వహిస్తూ వినాయక చవితి ఉత్సవాలను ఘనంగా కొనసాగిస్తున్నారు. ఈ కార్యక్రమంలో భాస్కర్ల రాజారామ్మోహన్ రాయ్, కందుకూరి విజయ పార్థు, అన్నం మహేష్ బాబు, కొమ్మన జితేంద్ర, కందుకూరి చిన్ను, కందుకూరి వినయ్, చింత వెంకటేష్, భరత్ తదితరులు, భజన బృందం సభ్యులు, భక్తులు మరియు ఉత్సవ కమిటీ సభ్యులు పాల్గొన్నారు.



## యువత భవితకు భరోసాపై అవగాహన సదస్సు

**చోడవరం సెప్టెంబర్ 16 జయ జయహే**

స్థానిక ఉషోదయ డిగ్రీ కళాశాలలో బుధవారం జరిగిన అవగాహన సదస్సు లో ప్రభుత్వ విప్, ఎమ్మెల్సీ వేపాడ చిరంజీవి పాల్గొని డిగ్రీ తృతీయ సంవత్సరం చదువుతున్న విద్యార్థిని విద్యార్థులు ఉద్దేశించి మాట్లాడారు. నేటి యువతకు భరోసాను కల్పిస్తూ అనేక అంశాలను చర్చించారు. ఈ కార్యక్రమంలో భాగంగా ప్రస్తుతం ఆంధ్రప్రదేశ్ కూటమి ప్రభుత్వం వచ్చిన తర్వాత నారా చంద్రబాబు నాయుడు సారధ్యంలో ఆంధ్రప్రదేశ్ కు వివిధ రకాల డేటా సెంటర్లు, క్వాంటం వ్యాలీ, లాజిస్టిక్ హబ్, అనేక సాఫ్ట్వేర్ కంపెనీలు నక్కపల్లి వద్ద మిట్టల్ స్టీల్ ప్లాంట్, సోలార్ పార్క్, రాష్ట్రంలోకి లక్షల కోట్లు పెట్టుబడి వస్తున్నాయి. కనుక నేటి యువత విద్యార్థిని, విద్యార్థులు వాటిలో ఉపాధి అవకాశాలు అందుకునే విధంగా వారు జీవన నైపుణ్యాలను, వృత్తి నైపుణ్యాలను పెంపొందించుకోవాలని ఆయన ఆకాంక్షించారు. అదేవిధంగా నేడు విడుదలైన పోలీస్ డిపార్ట్మెంట్లో ఉన్న పోస్టులు, త్వరలో విడుదలయ్యే వివిధ రకాల ఉపాధ్యాయ ఇతర నియామకాలు అనుగుణంగా విద్యార్థి లోకం సంసిద్ధంగా ఉండాలని ఆయన కోరుకున్నారు. కూటమి ప్రభుత్వం ఉన్నంతవరకు యువతకు, విద్యార్థిని, విద్యార్థులకు ఎన్నో అవకాశాలు వస్తాయని..అవి అందుకొనే విధంగా మీరు సంసిద్ధం కావాలని ఆయన ఆకాంక్షించారు. ఆంధ్రప్రదేశ్ లో విశాఖపట్నం, అమరావతి, రాయలసీమ ప్రాంతాల్లో అభివృద్ధి అన్ని చోట్లకు వెళ్లే విధంగా వివిధ రకాల సంస్థలను ఆకర్షించే విధంగా చర్యలు తీసుకుంటుంది. త్వరలో ప్రభుత్వపరంగా స్కిల్ డెవలప్మెంట్ సెంటర్ ద్వారా విద్యార్థులు, యువతలో నైపుణ్యాన్ని కూడా పెంపొందించేందుకు చర్యలు తీసుకుంటున్నామని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో ఉషోదయ విద్యాసంస్థల చైర్మన్ జే రమణజీ గారు, ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్ శ్యాంజి,డీన్ ఎస్ వి వాసు,ప్రిన్సిపల్ ఎస్ ఎన్ నాయుడు ఇతర అధ్యాపక బృందం, విద్యార్థిని, విద్యార్థులు పాల్గొన్నారు.

# పార్టీ కోసం పనిచేసిన వారికే మేయర్ అవకాశం

## రిజర్వేషన్‌ను బట్టి మేయర్ అభ్యర్థిత్వంపై నిర్ణయం.. కూటమి అభ్యర్థి ఎవరైనా గెలుపే లక్ష్యం

**రాజమహేంద్రవరం: జయ జయహే:**

సెప్టెంబర్ 16:తెలుగుదేశం పార్టీని అంటిపెట్టుకుని క్షేత్రస్థాయి నుంచి పార్టీ బలోపేతానికి కృషి చేస్తున్నందున మేయర్ టికెట్‌ను ఆశిస్తున్నట్లు టీడీపీ నగర అధ్యక్షుడు మజ్జి రాంబాబు తెలిపారు. బుధవారం ప్రెస్‌క్లబ్‌లో నిర్వహించిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ.. పార్టీ కోసం కష్టపడి పనిచేసిన వారికే ప్రాధాన్యత ఇవ్వాలన్నది తమ పార్టీ విధానమన్నారు.గతంలో 6వ వార్డులో కాంగ్రెస్ గెలుస్తున్న పరిస్థితిని మార్చి డాక్టర్ వాకా కృష్ణశ్రీని గెలిపించామని, అనంతరం తన సోదరుని కుమార్తెను కూడా గెలిపించడంలో కీలకంగా పనిచేశానని రాంబాబు గుర్తుచేశారు. బీసీకి మేయర్ స్థానం రిజర్వ్ అయితే తనకు అవకాశం కల్పించాలని కోరినట్లు తెలిపారు. ఎస్సీకి రిజర్వ్ అయితే కాశీ నవీన్‌కు అవకాశం దక్కే పరిస్థితి ఉందన్నారు.తనకు టికెట్ దక్కకపోయినా పార్టీ ఎవరికైతే అవకాశం ఇస్తుందో వారి విజయానికి చిత్తశుద్ధితో పనిచేస్తానని రాంబాబు స్పష్టం చేశారు. కూటమిలో ఏ పార్టీ అభ్యర్థికి టికెట్ ఇచ్చినా పార్టీ నిర్ణయాన్ని గౌరవించి సమన్వయంతో పనిచేస్తామన్నారు. గతంలో ఉన్న పరిస్థితుల కారణంగా అభ్యర్థులను ఇతర ప్రాంతాల నుంచి తీసుకురావాల్సి వచ్చిందని, ప్రస్తుతం అలాంటి పరిస్థితిలేదన్నారు.రాజమహేంద్రవరం నగర అభివృద్ధిలో ఎమ్మెల్యే ఆదిరెడ్డి శ్రీనివాస్ (వాసు) కృషి అమోఘమని రాంబాబు పేర్కొన్నారు. కూటమి భాగస్వామ్య పార్టీలను సమన్వయం చేసుకుంటూ నగర అభివృద్ధికి ప్రాధాన్యత ఇస్తున్నారని తెలిపారు. తక్కువ వోల్టేజీ సమస్య పరిష్కారానికి 150 ట్రాన్స్‌ఫార్మర్లు ఏర్పాటు చేయించారని, పుష్కరాలను దృష్టిలో ఉంచుకుని మూడు సబ్‌స్టేషన్ల




నిర్మాణం చేపడుతున్నారని చెప్పారు.రూ.350 కోట్ల నిధులతో వివిధ అభివృద్ధి పనులు జరుగుతున్నాయని, మురికివాడల్లో పార్కుల సుందరీకరణ, క్వారీ ప్రాంతంలో నీటి సమస్య పరిష్కారం, మల్టీపర్పస్ స్టేడియం, అండర్‌గ్రౌండ్ డ్రైనేజీ తదితర పనులు చేపడుతున్నట్లు వివరించారు. ఎంపీ దగ్గుబాటి పురందేశ్వరి సహకారంతో కేంద్ర నిధులను తీసుకువచ్చి అభివృద్ధి కార్యక్రమాలు నిర్వహిస్తున్నారని తెలిపారు.పుష్కరాల కోసం ఎండోమెంట్స్ నుంచి తొలి దశలో రూ.10 కోట్లు, రెండో దశలో రూ.4 కోట్లు విడుదలయ్యాయని, సీఎస్ఆర్ నిధులతో రూ.8 కోట్ల మేర అభివృద్ధి పనులు జరుగుతున్నాయని రాంబాబు వివరించారు. కూటమి పార్టీల నాయకులను కలుపుకుని, సముచిత గౌరవం ఇస్తూ ఎమ్మెల్యే ఆదిరెడ్డి శ్రీనివాస్ ముందుకు సాగుతున్న విధానాన్ని తాము కూడా ఆదర్శంగా తీసుకుని పనిచేస్తున్నామని చెప్పారు.ఈ సమావేశంలో టీడీపీ నాయకులు కాశీ నవీన్ కుమార్, ద్వారా పార్వతి సుందరి, కడలి రామకృష్ణ, ఉప్పులూరి జానకిరామయ్య, కోరుమిల్లి విజయ శేఖర్, బుడ్డిగ రవి, శెట్టి జగదీశ్, దాస్యం ప్రసాద్, చెల్లుబోయిన సూర్యనారాయణ మూర్తి తదితరులు పాల్గొన్నారు.



## చందన అలంకరణలో స్వయంభూ

**చోడవరం సెప్టెంబర్ 16 జయ జయహే**

గణపతి నవరాత్రి ఉత్సవాల్లో భాగంగా చోడవరం స్వయంభూ శ్రీ విఘ్నేశ్వర స్వామి సన్నిధిలో జరుగుతున్న గణపతి నవరాత్రి ఉత్సవాలు లో 3వ రోజు బుధవారం స్వామివారు చందన అలంకరణ లో కార్యసిద్ధి గణపతిగా దర్శనమిచ్చారు. ఈ సందర్భంగా ఈ సందర్భంగా ప్రధాన అర్చకులు కొడమంచిలి చలపతి ఆధ్వర్యంలో అర్చక బృందం స్వామివారికి చందన పూజ, అభిషేకాలు నిర్వహించారు. ఈ సందర్భంగా చందన వర్ణం లో గల స్వామివారిని అనేకమంది భక్తులు దర్శించుకుని తీర్థప్రసాదాలు స్వీకరించారు.అలాగే హోమం కూడా నిర్వహించారు.



## తిరుపతి ఆర్టీసీ బస్టాండ్లలో ప్రయాణికుల ఇబ్బందులపై దళిత సంఘర్షణ సమితి ఫిర్యాదు

**తిరుపతి, సెప్టెంబర్ 16, జయ జయహే**

తిరుపతి ఆర్టీసీ బస్టాండ్లలో ప్రయాణికులు, భక్తుల అవసరాల కోసం ఏర్పాటు చేసిన దుకాణాల్లో కొన్ని వస్తువులను వీఆా కంటే అధిక ధరలకు విక్రయిస్తున్నారని దళిత సంఘర్షణ సమితి అధ్యక్షుడు కొత్తపల్లి శంకర్ ఆరోపించారు. ముఖ్యంగా తాగునీటి బాటిళ్లు, శీతల పానీయాలు, చిరుతిండ్లు తదితర వస్తువులను నిర్ణయించిన ధరల కంటే అధికంగా విక్రయించడం వల్ల ప్రయాణికులు ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని తెలిపారు.వివిధ రాష్ట్రాల నుంచి తిరుపతికి వచ్చే ప్రయాణికుల రద్దీని ఆసరాగా చేసుకొని ఎమ్మార్పీ కంటే అధిక ధరలకు వస్తువులు విక్రయించడం సరికాదని ఆయన పేర్కొన్నారు. సంబంధిత అధికారులు బస్టాండ్లలోని దుకాణాలను తనిఖీ చేసి, అధిక ధరల విక్రయాలను అరికట్టేందుకు తక్షణ చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు.అదేవిధంగా బస్టాండ్ ఆవరణలోని టాయిలెట్లు పరిశుభ్రంగా లేకపోవడంతో ప్రయాణికులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని తెలిపారు. టాయిలెట్లను నిరంతరం శుభ్రంగా ఉంచేలా చర్యలు తీసుకోవాలని కోరారు.ఈ సమస్యలపై జిల్లా ప్రజా రవాణా అధికారి శ్రీనివాస్‌కు దళిత సంఘర్షణ సమితి ప్రతినిధులు వినతిపత్రం అందజేశారు. ఈ కార్యక్రమంలో సమితి సలహాదారు డాక్టర్ చంద్రశేఖర్, సభ్యుడు సతీష్ తదితరులు పాల్గొన్నారు.



## కామ్రేడ్ కళ్యాణ్ చిత్రాన్ని విజయవంతం చెయ్యాలి

**జంగారెడ్డిగూడెం -జయ జయహే**

వర్ధ మాన సినీ నటుడు టిక్ టాక్ దుర్గా రావు సోషల్ మీడియా లో చిర పరిచయం కలిగిన దుర్గా రావు బుధవారం స్థానిక వారాహీ మూవీ ఆఫీస్ లో డైరెక్టర్ బి ప్రసాద్ రాజును మర్యాద పూర్వ కంగా కలిశారు.ఈ సందర్భంగా ఆయన మీడియా తో మాట్లాడుతూ ఇటీవల తాను కామ్రేడ్ కళ్యాణ్ చిత్రం లో నటించడం జరిగిందని ఆచిత్రం అక్టోబర్ 9న ఆ సినిమా విడుదల కానున్నదని తెలిపారు. ఆ చిత్రాన్ని విజయవంతం చెయ్యాలని తద్వారా లోకల్ టాలెంట్ ను గుర్తించాలని కోరారు.కాగా సమీప దేవరపల్లి మండలం లక్ష్మి పురంకు చెందిన దుర్గారావు అతని సతీ మణి గంగా రత్నం ప్రతి రీల్స్ లోను భర్త కు సపోర్ట్ చేసే క్యారెక్టర్ ల ద్వారా తాను కూడా టిక్ టాక్ లో( రీల్స్ )ప్రాచుర్యం పొందారు.ఈ సందర్భంగా డైరెక్టర్ ప్రసాద్ రాజు మాట్లాడుతూ త్వరలో తన దర్శకత్వం లో సెట్స్ కు వెళ్ళ నున్న రెండు సినిమా ల్లో ను కొత్త వారికీ అవకాశం ఇస్తున్నామన్నారు.దుర్గా రావుకు కూడా క్యారెక్టర్ ఇస్తామని పేర్కొన్నారు. కాగా ఇప్పటి వరకూ విడుదలైన అనన్య చిత్రం మంచి గుర్తింపు లభించిందని పేర్కొన్నారు. జంగారెడ్డిగూడెం పరిసరాల లో నే రాబోయే కొత్త సినిమా లు నిర్మాణం జరుపుకోనున్నాయాన్నారు.ఈ ప్రాంతంలోసినిమా లు నిర్మిస్తూ నూతన నటీ నటులను ప్రోత్సాహం అందించాలని తమ ఆలోచన అన్నారు. అనేక మంది వివిధ సామాజిక మాధ్యా మాల ద్వారా తమ టాలెంట్ ను బయటపెడుతున్నారని ప్రసం శించారు.ఈ సందర్భంగా నూతన వస్త్రాలతో దుర్గా రావు దంపతులను ప్రసాద్ రాజు సత్కరించారు.కార్యక్రమంలో.రాజ్ కుమార్, రామకృష్ణ వెంకట్రాజు, రాజేష్, చంద్రకళ, ఉషా,సాయిశ్రీ, పూజ రైటర్ రమేష్, ఆకుల బాలు,జగదీశ్ .పాల్గొన్నారు.



## కెమిస్ట్రీ విభాగాధిపతిగా సిద్దయ్య

**ఏయూ క్యాంపస్,విశాఖపట్నం- జయజయహే**

ఆంధ్రవిశ్వవిద్యాలయం కెమిస్ట్రీ విభాగాధిపతిగా ఆచార్య వి.సిద్దయ్య నియమితులయ్యారు. ఏయూ వీసీ ఆచార్య జి.పి రాజశేఖర్ నుంచి ఆయన నియామక ఉత్తర్వులను స్వీకరించారు. ఆయన మూడు సంవత్సరాలు ఈ పదవిలో కొనసాగుతారు. ఈ సందర్భంగా ఆచార్య సిద్దయ్యను విభాగ ఆచార్యులు తదితరులు అభినందించారు.




## ఏయూసిఈకి అసిస్టెంట్ ప్రిన్సిపాళ్లుగా నియామకం

**ఏయూ క్యాంపస్, విశాఖపట్నం-జయజయహే**

ఆంధ్ర విశ్వవిద్యాలయం ఇంజినీరింగ్ కళాశాల కు ముగ్గురు అధ్యాపకులను అసిస్టెంట్ ప్రిన్సిపాళ్లుగా నియమిస్తూ ఏయూ ఉపకులపతి ప్రొఫెసర్ జి. పి. రాజశేఖర్ బుధవారం ఉత్తర్వులు జారీ చేశారు. ఉత్తర్వుల ప్రకారం, హ్యూమానిటీస్ అండ్ సోషల్ సైన్సెస్ విభాగానికి చెందిన ప్రొఫెసర్ ఎ. రామ నాగ హనుమాన్, కంప్యూటర్ సైన్స్ అండ్ సిస్టమ్స్ ఇంజినీరింగ్ విభాగం అసోసియేట్ ప్రొఫెసర్ డా. ఎ. మేరీ సౌజన్య, ఇన్‌స్ట్రుమెంట్ టెక్నాలజీ విభాగం అసోసియేట్ ప్రొఫెసర్ డా. ఎ. కమల కుమారిలను ఏయూ ఇంజనీరింగ్ కళాశాల అసిస్టెంట్ ప్రిన్సిపాళ్లుగా నియమించారు. నూతనంగా నియమితులైన ముగ్గురు అసిస్టెంట్ ప్రిన్సిపాళ్లు ఏయూ వీసీ ఆచార్య జి. పి. రాజశేఖర్ నుండి తమ నియామక ఉత్తర్వులను ఈ రోజు స్వీకరించారు. కార్యక్రమంలో ఇంజనీరింగ్ కళాశాల ప్రిన్సిపాల్ ఆచార్య కె.వెంకట సుబ్బయ్య పాల్గొన్నారు.కొత్తగా నియమితులైన అసిస్టెంట్ ప్రిన్సిపాళ్లను అభినందిస్తూ.. వారి అనుభవం, విద్యా మరియు పరిపాలనా నైపుణ్యాలు ఏయూ ఇంజినీరింగ్ కళాశాల సమర్థవంతమైన నిర్వహణకు, మరింత అభివృద్ధికి దోహదపడతాయని విశ్వాసం వ్యక్తం చేశారు.

# సేవే సంకల్పం.. కార్మిక సోదరులే కుటుంబం!





**రాజమహేంద్రవరం: జయ జయహే**

సెప్టెంబర్ 16:లక్ష్మీ గణపతి నవరాత్రి ఉత్సవాల్లో భాగంగా మూడవ రోజు రాజమహేంద్రవరం రైల్వే స్టేషన్ ఆటో యూనియన్ సోదరులు, టాక్సీ కార్మికుల కోసం అన్న సమారాధన కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు. రైల్వే స్టేషన్ ఆటో యూనియన్ నాయకుడు చల్లంగి శ్రీనివాస్ మిత్రబృందంతో కలిసి నిర్వహించిన ఈ కార్యక్రమంలో తెలుగుదేశం పార్టీ క్లస్టర్ ఇన్చార్జ్ తలారి మూర్తి పాల్గొని కార్మికులతో కలిసి అన్న ప్రసాదాన్ని స్వీకరించారు.ఈ సందర్భంగా రైల్వే స్టేషన్‌లో విధులు నిర్వహిస్తున్న పారిశుద్ధ్య కార్మికులకు వస్త్రాలను పంపిణీ చేశారు. వరుసగా నాలుగో సంవత్సరం రైల్వే స్టేషన్‌లో ఇటువంటి సేవా కార్యక్రమాల్లో పాల్గొనడం భగవంతుని ఆశీర్వాదంగా భావిస్తున్నట్లు తలారి మూర్తి తెలిపారు.రానున్న రోజుల్లో కూడా మరింత దిగ్విజయంగా సేవా కార్యక్రమాలను కొనసాగిస్తామని, రైల్వే స్టేషన్‌లో పనిచేస్తున్న కార్మిక సోదరులకు అవసరమైన అన్ని రకాల సహాయ సహకారాలు అందించేందుకు ఎల్లప్పుడూ ముందుంటానని తలారి మూర్తి పేర్కొన్నారు. సేవా కార్యక్రమాల ద్వారా కార్మికుల్లో ఆత్మీయత, సోదరభావాన్ని పెంపొందించడం ఆనందంగా ఉందన్నారు.ఈ కార్యక్రమంలో చల్లంగి శ్రీనివాస్, తలారి మూర్తి, ఆటో యూనియన్ సభ్యులు, టాక్సీ కార్మికులు, రైల్వే స్టేషన్ పారిశుద్ధ్య కార్మికులు, మిత్రబృందం సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

## మన ఇంటి నుంచి ఒక దీపం దేశ సేవకు ఒక సంకల్పం

**విశాఖపట్నం (జయ జయహే)**



భారత దేశ ప్రధాన మంత్రి నరేంద్ర మోడీ జన్మదినం సందర్భంగా భారతీయ జనతా పార్టీ ఆధ్వర్యంలో సెప్టెంబర్ 17న సాయంత్రం ఏడు గంటలకు ప్రతి ఇంట ఒక ఆశీర్వాద దీపాన్ని వెలిగిద్దాం అంటూ బీజేపీ విశాఖపట్నం మహిళా మోర్చాఅధ్యక్షురాలు నాదేళ్ల జ్యోతి పిలుపునివ్వడం జరిగింది ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ 25 ఏళ్లుగా దేశ సేవకు అంకితమైన ప్రధానమంత్రి నరేంద్ర మోడీ ఆయురారోగ్యాలు దీర్ఘాయు-ఃష్షు కలగాలని కోరుకుంటూ సెప్టెంబర్ 17న దేశంలో ప్రతి ఇంట ఒక ఆశీర్వాద దీపాన్ని వెలిగిద్దాం అంటూ ప్రజలందరని కోరారు

# బుచ్చినాయుడు కండ్రిగలో ఎంపీటీసీలకు ఘన వీడ్కోలు

## రాబోయే ఎన్నికల్లో స్వతంత్ర అభ్యర్థులతో సత్తా చాటుతాం: ఆరని విద్యానంద రెడ్డి

**బుచ్చినాయుడు కండ్రిగ, సెప్టెంబర్ 16, జయ జయహే**



బుచ్చినాయుడు కండ్రిగ మండల పరిషత్ కార్యాలయంలో ఎంపీటీసీల పదవీకాలం ముగిసిన సందర్భంగా ప్రత్యేక వీడ్కోలు, సన్మాన కార్యక్రమాన్ని నిర్వహించారు. జెడ్పీటీసీ ఆరని ప్రతిమా విద్యానంద రెడ్డి ముఖ్య అతిథిగా హాజరై పదవీకాలాన్ని పూర్తి చేసుకున్న ఎంపీటీసీలను శాలువాలతో సత్కరించి జ్ఞాపికలను అందజేశారు. ఈ సందర్భంగా ఆరని విద్యానంద రెడ్డి మాట్లాడుతూ గత ఐదేళ్లుగా మండల అభివృద్ధికి, ప్రజా సమస్యల పరిష్కారానికి ఎంపీటీసీలు అందించిన సేవలు అభినందనీయమన్నారు. ప్రజలకు అందుబాటులో ఉంటూ స్థానిక సమస్యల పరిష్కారానికి కృషి చేసిన ప్రజాప్రతినిధులకు అభినందనలు తెలిపారు. అనంతరం ఆయన రాబోయే స్థానిక సంస్థల ఎన్నికలపై కీలక వ్యాఖ్యలు చేశారు. బుచ్చినాయుడు కండ్రిగ మండలంలోని అన్ని ఎంపీటీసీ స్థానాల్లో స్వతంత్ర అభ్యర్థులను బరిలోకి దింపి గెలిపించేందుకు కృషి చేస్తామని ప్రకటించారు. తమకు ఏ రాజకీయ పార్టీ ముద్ర అవసరం లేదని, ప్రజల మద్దతే తమ బలమని అన్నారు. ప్రతి పంచాయతీలో ఎస్సీ, ఎస్టీ, బీసీ వర్గాలకు చెందిన బలమైన, నిబద్ధత కలిగిన అభ్యర్థులను గుర్తించి స్వతంత్రులుగా పోటీ చేయించేందుకు సిద్ధంగా ఉన్నామని తెలిపారు. ప్రజల ఆదరణతో వారిని గెలిపించుకునే సత్తా తమకు ఉందని పేర్కొన్నారు. ప్రధాన రాజకీయ పార్టీలకు దీటుగా స్వతంత్ర అభ్యర్థులను నిలబెట్టి మండల రాజకీయాల్లో తమ బలాన్ని నిరూపిస్తామని విద్యానంద రెడ్డి స్పష్టం చేశారు. బీసీ, ఎస్సీ, ఎస్టీ వర్గాల ఆత్మగౌరవానికి ప్రాధాన్యం ఇస్తూ స్థానిక ప్రజల సమస్యల పరిష్కారమే తమ ప్రధాన లక్ష్యమని తెలిపారు. ఈ కార్యక్రమంలో బి.ఎన్. కండ్రిగ ఎంపీపీ కాటూరు కారణీ కుంభాకం, ఆలత్తూరు ఎంపీటీసీ తదితరులు పాల్గొన్నారు.

# శివారు గ్రామాలకు కూడా పోలింగ్ బూత్ ఏర్పాటు చేయాలి



## అఖిలపక్ష పార్టీల వినతి

**మునగపాక, సెప్టెంబర్ 16, జయ జయహే:**

మునగపాక మండల పరిషత్ కార్యాలయంలో బుధవారం స్థానిక ఎన్నికలకు సంబంధించి పోలింగ్ కేంద్రాల ఏర్పాటుపై అఖిలపక్ష పార్టీ నాయకులతో అభిప్రాయ సేకరణ జరిగింది. ఎంపీడీవో ఎం.ఉషారాణి, ఏవో తమ్మిరెడ్డి ప్రసాద్ ఈ సమావేశాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా శివారు గ్రామాలైన రామారావు పేట, కుమారపురం, యాదగిరి పాలెం గ్రామాలలో పోలింగ్ కేంద్రాలను ఏర్పాటు చేయాలని వైసిపి మండల అధ్యక్షుడు ఆడారి గణపతి అచ్చయనాయుడు, బిజెపి నాయకుడు మల్ల కాళేశ్వరరావు, టిడిపి నాయకులు పెంటకోట విజయ్, జనసేన అధ్యక్షుడు టెక్కలి పరశురాం వినతిపత్రం అందజేసిన వారిలో ఉన్నారు.

# పోలింగ్ కేంద్రాలపై రాజకీయ పార్టీల ప్రతినిధులతో సమావేశం

## 32 పోలింగ్ కేంద్రాలపై సూచనలు, అభ్యంతరాల స్వీకరణ



**సూళ్లూరుపేట, సెప్టెంబరు 16, జయ జయహే**

సూళ్లూరుపేట ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ఎన్నికల సంఘం ఆదేశాల మేరకు సూళ్లూరుపేట మండలంలో జరగనున్న ఎంపీటీసీ, జడ్పీటీసీ ఎన్నికలకు సంబంధించి పోలింగ్ కేంద్రాల ఏర్పాటుపై రాజకీయ పార్టీల ప్రతినిధులతో సమావేశం నిర్వహించారు. స్థానిక ఎంపీడీవో కార్యాలయంలో జరిగిన ఈ సమావేశంలో మండలంలోని మొత్తం 32 పోలింగ్ కేంద్రాల ఏర్పాటుపై ప్రతినిధుల నుంచి సూచనలు, అభ్యంతరాలు, అభిప్రాయాలను అధికారులు స్వీకరించారు. ఈ సందర్భంగా మండల పరిషత్ అభివృద్ధి అధికారి మాట్లాడుతూ మన్నెముత్తేరి పంచాయతీలోని 22, 23వ పోలింగ్ కేంద్రాలకు సంబంధించి అభ్యంతరాలు వచ్చినట్లు తెలిపారు. గ్రామపంచాయతీలో ఏర్పాటు చేసిన పోలింగ్ కేంద్రాన్ని ప్రాథమిక పాఠశాలకు, పంచాయతీ కార్యాలయంలో ఉన్న పోలింగ్ కేంద్రాన్ని మరో గ్రామానికి మార్చాలని ప్రతినిధులు సూచించినట్లు వెల్లడించారు. అలాగే మండలంలోని తీర ప్రాంత ప్రజలు పోలింగ్ కేంద్రాలకు సులభంగా చేరుకునేలా ప్రయాణ సౌకర్యం కల్పించాలని రాజకీయ పార్టీల ప్రతినిధులు కోరినట్లు ఎంపీడీవో తెలిపారు. మిగిలిన పోలింగ్ కేంద్రాలపై ఎలాంటి అభ్యంతరాలు రాలేదని ఆయన పేర్కొన్నారు.



# జూనియర్ జడ్జిలుగా ఎంపికైన న్యాయ విద్యార్థులకు సన్మానం

## దామోదరం సంజీవయ్య న్యాయ విశ్వ విద్యాలయ వీసీ విశ్వచంద్ర నాథ్

**విశాఖపట్నం, సెప్టెంబర్ 16, జయ జయహే :**

దామోదరం సంజీవయ్య జాతీయ న్యాయ విశ్వ ద్యాలయం లో విద్యనభ్యశించి ఇటీవల జూనియర్ సివిల్ జడ్జిలుగా ఎంపికైన విశ్వ విద్యాలయ మాజీ విద్యార్థులు ॠా. సూర్య కాంత్, దివ్య చౌదరి, దీ. విశ్వజాహిండ్, ఖ. బిందు, ఇ. రిషి కిరణ్, చీ. గౌతమి, ఆమన్ దీప్ మాలిక్, సాయి శ్రీ కిర్తన, షేక్ మొహమ్మద్ అజాంలకు బుధవారం విశ్వవిద్యాలయంలో సన్మాన కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో జూనియర్ సివిల్ జడ్జి ఎంపికైన విద్యార్థులు, విశ్వవిద్యాలయ వైస్ ఛాన్సెలర్, రిజిస్ట్రార్ ఇంచార్జి విశ్వచంద్ర నాథ్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా విశ్వవిద్యాలయ ఉపకులపతి ప్రొఫెసర్ సూర్య ప్రకాశ రావు మాట్లాడుతూ విశ్వవిద్యాలయంలో అనుసరించే విద్యా విధానం, మరియు ఇచ్చే శిక్షణ, విద్య అనంతరం వారికి ఉపయోగ పడే విధంగా ఇస్తున్నామని, అందులో ఏమాత్రం రాజి పడకుండా ముందుకు వెళుతున్నామని దాని యొక్క ఫలితాలు ఇప్పుడు కనిపిస్తున్నాయని అనేకమంది విద్యార్థులు జడ్జిలుగాను, వివిధ కార్పొరేట్ కంపెనీలలో అడ్వకేట్స్ గాను, వివిధ రకాల ప్రభుత్వ రంగ సంస్థల్లోనూ లా ఆఫీసర్ గాను ఉద్యోగాలు సంపాదింస్తున్నారని, కాని ఇటీవల ఇచ్చిన నోటిఫికేషన్ కు ఏకంగా తొమ్మిది మంది జూనియర్ సివిల్ జడ్జిలు గా ఎంపికయ్యారని, అందువల్ల వారి అందరిని ఒక్కసారే సన్మానించాలని నిర్ణయించామని తెలిపారు. జూనియర్ సివిల్ జడ్జిలు గా ఎంపిక ఐన వారిని ఉద్దేశంచి మాట్లాడుతూ వ్యక్తిగతంగా వృత్తిపరంగానూ సమతుల్యత పాటించాలని, ముఖ్యంగా జడ్జిగా ఒక నిర్ణయాన్ని తీసుకున్న సమయంలో ఇది ఎంతో ముఖ్యమని అంటూ నేడు విద్యనభ్యసిస్తున్న విద్యార్థులు జడ్జిలు గా ఎంపిక ఐన వారిని ఆదర్శం గా తీసుకోని ముందు సాగాలని తెలిపారు. ఈ కార్యక్రమాన్ని " ప్రారంభం" పేరుతో ప్రారంభించామని, ఈ సంవత్సరం నుంచి ప్రతి సంవత్సరం విశ్వవిద్యాలయం నుంచి వివిధ ఉద్యోగలు సాధించిన వారిని సన్మానించాలని నిర్ణయించామని మని అన్నారు. ఈ సందర్భంగా జూనియర్ సివిల్ జడ్జిలుగా ఎన్నికైన వారిని అభినందిస్తూ అలాగే నేడు ఉన్న విద్యార్థులు జడ్జిలుగా ఎన్నికైన వారిని ఆదర్శంగా తీసుకుని ముందుకు సాగాలంటూ జడ్జి లుగా ఎన్నికైన వారిని అయన సన్మానించారు. ఈ సందర్భంగా నూతనం గా నిర్మించిన కాంటీన్ లో ని నూతన విభాగమును జూనియర్ సివిల్ జడ్జిలు అందరు కలిసి ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో అధ్యాపకులు డా.సోమా భట్టాచార్య, డా. దయానందమూర్తి, ప్రొఫెసర్ నందిని, ప్రో. కొండయ్య, పూర్వ విద్యార్థి సంఘం సభ్యులు మరియు ఇతర అధ్యాపకులు అధ్యాపకేతుల సిబ్బంది విద్యార్థులు పాల్గొన్నారు

# గిరిజనులకు గాలి బ్రదర్స్ అన్నదానం

## వినాయక చవితి సందర్భంగా

## కొణతనేరి, కొన్నలి ఎస్టీ కాలనీలో కార్యక్రమం

**తొట్టంబేడు, సెప్టెంబర్ 16, జయ జయహే**



తొట్టంబేడు: వినాయక చవితి పర్వదినాన్ని పురస్కరించుకుని తొట్టంబేడు మండలంలోని కొణతనేరి గాంధీ సెంటర్, కొన్నలి ఎస్టీ కాలనీలో గిరిజనులకు అన్నదాన కార్యక్రమాన్ని నిర్వహించారు. తెలుగుదేశం పార్టీ మాజీ రాష్ట్ర కార్యదర్శి గాలి చలపతి నాయుడు ఆధ్వర్యంలో గాలి మురళి నాయుడు గిరిజనులకు భోజనం వడ్డించారు. ఈ సందర్భంగా గాలి మురళి నాయుడు మాట్లాడుతూ గత 20 సంవత్సరాలుగా పండుగలు, పర్వదినాల సందర్భంగా నిరుపేద కుటుంబాలకు అన్నదాన కార్యక్రమాలను నిర్వహిస్తున్నట్లు తెలిపారు. ఆర్థికంగా వెనుకబడిన కుటుంబాలకు తమ వంతు సహాయం అందించాలనే ఉద్దేశంతో సేవా కార్యక్రమాలను కొనసాగిస్తున్నామని పేర్కొన్నారు. వినాయక చవితి సందర్భంగా గిరిజన కాలనీ వాసులకు అన్నదానం చేయడం సంతోషంగా ఉ ఒదన్నారు. ఈ కార్యక్రమంలో చిన్నయ్య, పోలయ్య, నాగమణి, బాలకృష్ణ, చిరంజీవి తదితరులు పాల్గొన్నారు.



# వార్డుల్లో పనులు వేగవంతం చెయ్యాలి: గంటా

**విశాఖపట్నం, సెప్టెంబర్ 16:(జయ జయహే)**

వార్డుల్లో అభివృద్ధి పనులు. వేగవంతం చేయాలని భీమిలి ఎమ్మెల్యే గంటా శ్రీనివాసరావు అన్నారు. స్థానిక సంస్థల ఎన్నికల నేపథ్యంలో నియోజకవర్గంలోని వార్డు అధ్యక్షులతో ఎంవీపీ కాలనీ క్యాంప్ కార్యాలయంలో బుధవారం ఆయన సమావేశమయ్యారు. వార్డుల్లో అభివృద్ధి పనులు, పరిష్కరించాల్సిన సమస్యలను సమీక్షించారు. పెండింగ్ పనులను గుర్తించి వాటిని గడువులోగా పూర్తి చేయించాలన్నారు. వర్షాభావంతో నీటి సమస్య తీవ్రతరమైన కారణంగా అవసరమైన ప్రాంతాల్లో బోర్లు తవ్వించాలని సూచించారు. తారు ధరలు పెరగడంతో మందకొడిగా జరుగుతున్న బీటీ రోడ్ల పనుల వేగం పెరిగేలా ప్రభుత్వం తొందర్లోనే నిర్ణయం తీసుకోనుందని పేర్కొన్నారు. ప్రజల సమస్యలు తెలుసుకునేలా నిరంతరం వార్డుల్లో తిరగాలన్నారు. స్థానిక ఎన్నికల్లో ఏకపక్ష విజయం సాధనకు సన్నద్ధం కావాలని చెప్పారు. సమావేశంలో పార్టీ నాయకులు చిక్కాల విజయ్ బాబు, నాగోతి సత్యనారాయణ, గరే గుర్నాథ్, కానూరు అచ్యుతరావు, చెట్టుపల్లి సన్యాసిరావు, పంచదార్ల శ్రీనివాస్, గొలగాని నరేంద్ర, తమ్మిన సూరిబాబు, జీరు సత్యం, పాసి త్రినాథ్ తదితరులు పాల్గొన్నారు

# కార్తీక్ ఫౌండేషన్ నిర్వాహకునికి దక్కిన ఉత్తమ సేవా పురస్కారం 2026

**వేమూరు జయజయహే న్యూస్:**




బాపట్ల జిల్లా, వేమూరు మండలం కోడిపర్రు గ్రామానికి చెందిన ఎన్. కార్తీక్ ఉత్తమ సేవా పురస్కారం - 2026 అవార్డు కు ఎంపికయ్యారు సామాజిక సేవా రంగాల్లో చేసిన సేవలకు గాను యాదాద్రి భువనగిరి జిల్లా ఆత్మకూర్ లోని పి.యస్ ఫంక్షన్ హాలులో భారత్ రక్తదన్ సేవా మిషన్ అసోసియేషన్ వారు అందించే ఉత్తమ సేవా పురస్కారం 2026 కు గాను పురస్కారం దక్కినట్లు కార్తీక్ తెలిపారు. అయన గుంటూరు ఉమ్మడిజిల్లాలలోని గ్రామాలలో ఉచిత వైద్య శిబిరాలు ఏర్పాటు చేసి పేద ప్రజలకు మందులు అందిస్తూ, చిల్డ్రన్స్ హోమ్ ను ప్రారంభించి పేద పిల్లలకు వసతి, విద్యా, వైద్యం అందించడంతో పాటు సేవాభావంతో వివిధ కార్యక్రమాలు చేపడుతూ ఉంటారు. ఈ సేవలను గుర్తించి ఈ పురస్కారానికి ఎంపిక చేయడం విశేషం. ఈ మేరకు తెలంగాణ రాష్ట్రం, యాదాద్రి భువనగిరి జిల్లా ఆత్మకూర్ లో ఈ నెల 20న జరగనున్న కార్యక్రమానికి ఆహ్వానం అందింది. అక్కడ ఈ పురస్కారం అందుకోనున్నట్లు కార్తీక్ తెలిపారు.

# పదవులు బాధ్యతలను మరింత పెంచుతాయి

**భీమవరం : (జయ జయహే)**




పదవులు బాధ్యతలను మరింత పెంచుతాయని, ఆర్యవైశ్య వర్తక సంఘ భవనం అభివృద్ధికి కమిటీ సభ్యులు కృషి చేయాలని మార్నింగ్ కాఫీ క్లబ్ ఫౌండర్ మరియు కన్వీనర్ బొండా రాంబాబు, కో కన్వీనర్ ఓలేటి శ్రీనివాస్, కొత్త శ్రీనివాస్, పీఆర్వో భట్టిప్రోలు శ్రీనివాసరావు అన్నారు. భీమవరం డిఎన్నార్ కళాశాల రోడ్డులోని తాడిమళ్ళ వారి కాంప్లెక్స్ లో బుధవారం 2026-29 సంవత్సరంకు ఆర్యవైశ్య వర్తక సంఘ భవనంకు నూతనంగా ఎన్నికైన కార్యవర్గ సభ్యులను సత్కరించారు. ఆర్యవైశ్య వర్తక సంఘ భవనం అధ్యక్షులు వబిలిశెట్టి వెంకటేశ్వరరావు, ఉపాధ్యక్షులు బొండాడ సుబ్బారావు, కార్యదర్శులుగా తటవర్తి మంగరాజు (రాజు), పరుచూరి నాగేశ్వరరావు, కోశాధికారి కురిశెట్టి కాశీ విశ్వనాథ్ లను సత్కరించారు. కారుమూరి సత్యనారాయణ మూర్తి, కోట్ల నాని, కురిశెట్టి నాని మాట్లాడుతూ ఆర్యవైశ్యుల ఐక్యతను చాటుతూ సంఘ భవనంను మరింత అభివృద్ధి చేసుకోవాలని నూతన కమిటి సభ్యులను అభినందించారు. సన్మాన గ్రహీతలు తరుపున వబిలిశెట్టి మాట్లాడుతూ ఎంతో చరిత్ర కలిగిన వర్తక సంఘం కి మంచి పేరు తీసుకువస్తాము అని అన్నారు :అనంతరం వారిని సత్కరించారు. కార్యక్రమంలో కోట్ల రాంజీ, చవ్వ శ్రీనివాస సుబ్బారావు, బంగారు రాము, బొండాడ మనీష్, కనగర్ల విజయ రామకృష్ణ,మానేపల్లి రవి చిన్నారావు, కంచర్ల భాస్కరరావు, గుండు సుమూర్తి, చవ్వా భామ క్రిష్ణమూర్తి, గాదె నాగేశ్వరావు , సభ్యులు, మిత్రులు, పాలుగొన్నారు

## సుంకరమెట్ట గ్రామ సచివాలయ భవనం

# అసంపూర్తికి కారణం ఎవరు?

**అరకులోయ: సెప్టెంబర్ 16. జయ జయహే.**



అరకు ఎమ్మెల్యే రేగం మత్స్యలింగం ఈ సందర్భంగా మాట్లాడుతూ. 2019లో వైఎస్ఆర్ కాంగ్రెస్ హయాంలో సుపరిపాలన లక్ష్యంతో మాజీ సీఎం వైయస్ జగన్ మోహన్ రెడ్డి గ్రామ సచివాలయ వ్యవస్థను తీసుకొచ్చి, ప్రతి సచివాలయానికి రూ.45 లక్షల చొప్పున నిధులు మంజూరు చేసి,రైతు భరోసా కేంద్రాలు, విలేజ్ హెల్త్ క్లినిక్ లను ఏర్పాటు చేశారన్నారు. కానీ నేటికీ అరకు నియోజకవర్గంలో అనేక సచివాలయ భవనాలు అసంపూర్తి గానే ఉన్నాయని,అందులో భాగంగానే అరకు వేలి మండలం సుంకరమెట్ట గ్రామ సచివాలయం స్లాబ్ దశలోనే ఆగిపోయి పిచ్చి మొక్కలతో శిథిలావస్థకు చేరిందన్నారు.ఇది అధికారుల నిర్లక్ష్యమా,కాంట్రాక్టర్లు నిధులు డ్రా చేసుకుని వదిలేయడమా అని ప్రశ్నించారు. గతంలో కలెక్టర్ సుమిత్ కుమార్ ఐఏఎస్ హయాంలో విచారణ జరిపి,నిధులు తీసుకున్న కాంట్రాక్టర్లకు ఎమ్మార్వోల ద్వారా నోటీసులు ఇచ్చి,భవనాలు పూర్తి చేయాలని లేదా నిధులు ప్రభుత్వానికి తిరిగి జమ చేయాలని ఆదేశించారని గుర్తు చేశారు. అయినా ఇప్పటివరకు భవనాలు పూర్తి కాలేదు,డబ్బులు కూడా తిరిగి చెల్లించలేదని, ఇది దుర్మార్గమని మండిపడ్డారు. ఇప్పటికైనా అధికారులు స్పందించి అసంపూర్తి భవనాలను పూర్తి చేయాలని,లేకుంటే కాంట్రాక్టర్ల నుండి నిధులు రికవరీ చేయాలని డిమాండ్ చేశారు. అలా చేయని పక్షంలో వైసీపీ తరపున సొమ్ము వసూలు అయ్యే వరకు పోరాడుతామని, నిధులు డ్రాకు సహకరించిన అధికారులు,కాంట్రాక్టర్లపై చర్యలు తీసుకోకపోతే,అసంపూర్తి సచివాలయాల పరిధి ప్రజలతో కలిసి కలెక్టరేట్ ఎదుట ధర్నా చేస్తామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో వైసీపీ అరకు వేలి మండల పార్టీ అధ్యక్షుడు స్వాభి రామ్మూర్తి,యువజన విభాగం నాయకులు కొర్ర రమేష్, సీనియర్ నాయకులు బూర్జబరికి కామేష్ తదితరులు పాల్గొన్నారు.



## ప్రతి ఇంట ఒక ఆశీర్వాద దీపాన్ని వెలిగిద్దాం

**అనకాపల్లి జయ జయహే**

భారతీయ జనతా పార్టీ ఆధ్వర్యంలో సెప్టెంబర్ 17న సాయంత్రం ఏడు గంటలకు ప్రతి ఇంట ఒక ఆశీర్వాద దీపాన్ని వెలిగిద్దాం అంటూ అనకాపల్లి జిల్లా బిజెపి పార్టీ అధ్యక్షులు ద్వారపరెడ్డి పరమేశ్వర రావు పిలుపునివ్వడం జరిగింది ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ 25 ఏళ్లుగా దేశ సేవకు అంకితమైన ప్రధానమంత్రి నరేంద్ర మోడీ ఆయురారోగ్యాలు దీర్ఘాయుష్షు కలగాలని కోరుకుంటూ ఆ రోజు సెప్టెంబర్ 17న దేశంలో ప్రతి ఇంట ఒక ఆశీర్వాద దీపాన్ని వెలిగిద్దాం అంటూ ప్రజలందరికీ పిలుపునివ్వడం జరిగింది ముఖ్యంగా అనకాపల్లి జిల్లా ప్రజలందరూ నరేంద్ర మోడీ కి మద్దతుగా ప్రతి ఒక్కరూ ఈ కార్యక్రమంలో పాల్గొని జయప్రదం చేయాలని పిలుపునిచ్చారు ఈ కార్యక్రమంలో జిల్లా కార్యదర్శి బొడ్డేడ నాగేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు

## 2,500 పెన్నులతో వినాయకునికి ప్రత్యేక పూజ

### శ్రీ సత్యసాయి ప్రేమసదన్ లో చవితి వేడుకలు

**విశాఖపట్నం, సెప్టెంబర్ 16, జయ జయహే :**



ఎం.వి.పి. కాలనీలోని శ్రీ సత్యసాయి ప్రేమసదన్ మందిరంలో సిటీ సమితి ఆధ్వర్యంలో వినాయక చవితి పాంచరాత్రి పూజల్లో భాగంగా గణేశ పూజా కార్యక్రమాన్ని భక్తిశ్రద్ధలతో ఘనంగా నిర్వహించారు. ఆరిలోవ భజన మండలి భక్తులు గణేశునికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. సాయంత్రం బాలవికాస్ గురువుల ఆధ్వర్యంలో 2,500 పెన్నులతో గణేశునికి విశిష్టమైన ప్రత్యేక పూజ నిర్వహించారు. అనంతరం బాలవికాస్ విద్యార్థులు భక్తిశ్రద్ధలతో గణేశ పంచరత్నాలను పఠించారు. తదుపరి లాసన్స్ బే కాలనీ భజన మండలి సభ్యులు భక్తి భజనలు ఆలపిస్తూ గణేశునికి ఆరాధన నిర్వహించారు.ఈ కార్యక్రమంలో భక్తులు, బాలవికాస్ గురువులు, విద్యార్థులు, భజన మండలి సభ్యులు పెద్ద సంఖ్యలో పాల్గొని శ్రీ గణేశుని కృపకు పాత్రులయ్యారు. మొత్తం కార్యక్రమం ఆధ్యాత్మిక వాతావరణంలో, భక్తిశ్రద్ధలతో కొనసాగింది.



## జాంగుడలో త్రాగునీటి సమస్యకు పరిష్కారం

**డుంబ్రిగూడ: సెప్టెంబర్ 16. జయ జయహే.**

మండలం లోని కొర్రాయి పంచాయతీ జాంగూడ గ్రామంలో నెలకొన్న త్రాగునీటి సమస్యకు ఆమ్ ఆద్మీ పార్టీ నాయకురాలు, సామాజిక కార్యకర్త సుజాత సల్మాన్ చొరవతో పరిష్కారం లభించింది.గ్రామంలో త్రాగునీటి ఇబ్బందులతో ప్రజలు అవస్థలు పడుతున్న విషయాన్ని సుజాత సల్మాన్ సంబంధిత అధికారుల దృష్టికి తీసుకెళ్లారు. సమస్యను పరిష్కరించాలని కోరినప్పటికీ సకాలంలో పరిష్కారం లభించకపోవడంతో ఆమె గ్రామస్థులతో కలిసి ప్రత్యామ్నాయ మార్గాలపై దృష్టి సారించారు.ఈ క్రమంలో గ్రామస్థులకు త్రాగునీటి అవసరం, నీటి పొదుపు, సమస్య పరిష్కారంలో సామూహిక భాగస్వామ్యం తదితర అంశాలపై అవగాహన కల్పించారు. అనంతరం స్వంత ఖర్చుతో పాటు గ్రామస్థుల సహకారంతో త్రాగు నీటి అవసరాన్ని తీర్చేందుకు చర్యలు చేపట్టారు.ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ, ప్రజల సమస్యలను అధికారుల దృష్టికి తీసుకెళ్లడం మాత్రమే కాకుండా, పరిష్కారం కోసం మన వంతుగా కృషి చేయడం కూడా ప్రజా ప్రతినిధుల బాధ్యత. ప్రజలకు అవసరమైన కనీస సౌకర్యాల కోసం ఎప్పటికప్పుడు అందుబాటులో ఉంటాం అని తెలిపారు.తాగునీటి సమస్య పరిష్కారానికి చొరవ తీసుకున్న సుజాత సల్మాన్‌కు గ్రామస్థులు కృతజ్ఞతలు తెలిపారు.



## విచారణ పేరుతో కాలయాపన చేయడం తగదు

### వెంటనే హెచ్చరిక బోర్డు వెయ్యాలి.

**డుంబ్రిగూడ: సెప్టెంబర్ 16. జయ జయహే,**

మండలంలోని అరకు పంచాయతీ కేంద్రంలో నేరేడువలస ప్రభుత్వ మండల ప్రజా పరిషత్ ప్రాథమిక పాఠశాల సమీపంలో అనుకోని ఉన్న ప్రభుత్వ భూమిని కాపాడలాని తెలిపారు. ఈ సందర్భంగా ఆదివాసీ గిరిజన సంఘం జిల్లా ఉపాధ్యక్షులు తామర్ల. సూర్యనారాయణ మాట్లాడుతూ, అరకు పంచాయతీ కేంద్రంలో సర్వే. నెంబర్53/3లో ప్రభుత్వ స్థలాన్ని కొంతమంది కబ్జా చేసి షా పింగ్ కాంలెక్స్ నిర్మాణాలు చేసి గిరిజనేతరు లకు విక్రయించి 1/70చట్టాన్ని తూట్లు పొడుస్తున్నారు. సుమారు1ఎకారం16 సెంట్లు గల ప్రభుత్వ స్థలన్ని కొంతమంది రాజకీయ నాయకులు గిరిజన నేతరులు కలిసి ఆక్రమణలు చేసుకున్నారు, ఈ విషయం పై సంబంధిత రెవిన్యూ అధికారులు తహశీల్దార్ అర్ ఐ. విఆర్ ఓ లకు పలుమార్లు ఫిర్యాదు చేసిన పత్రికలలో ప్రచురితమైన నేటికి హెచ్చరిక బోర్డు పెట్టక పోవడం తో పలు అనుమానాలు వ్యక్తమవుతున్నాయని అయన తెలిపారు. ఈ విషయం పై. అల్లూరి జిల్లా కలెక్టర్. సబ్ కలెక్టర్‌వారికి ఫిర్యాదు చేస్తున్నట్లు పత్రిక విలేకరులకు తెలిపారు. ఈ కార్యక్రమంలో గిరిజన సంఘం నాయకులు. పాంగి శివ. పాంగి.చిక్ కు కొర్ర.దాశరధి. కొర్ర. రామన్న పాల్గొన్నారు.

# ఉపాధ్యాయుల సమస్యల పరిష్కారానికి కృషి

**అనకాపల్లి జయ జయహే**

అన్ని స్థాయిలోను ఉపాధ్యాయుల సమస్యల పరిష్కారానికి కృషి చేస్తున్నామని నోబెల్ టీచర్స్ అసోసియేషన్ బాబు పేర్కొన్నారు మండలంలోని కొత్తూరు మూత్రాస్ కాలనీ రామాపురం మామిడిపాలెం తుంపాల గ్రామాల్లో ఉన్న పాఠశాలలను బుధవారం ఉపాధ్యాయ సంఘం ప్రతినిధులతో కలిసి వారు చర్చించడం జరిగింది ఉపాధ్యాయులతో సభ్యత్వ నమోదు కార్యక్రమం కూడా నిర్వహించడం జరిగింది . నోబెల్ టీచర్స్ అసోసియేషన్ రాష్ట్ర కార్యదర్శిలు పెనుమత్స కృష్ణంరాజు బీవీ వరప్రసాద్ అనకాపల్లి జిల్లా ట్రెజరర్ కార్యదర్శి ఎం వి లోకేష్ జిల్లా నాయకులు కే రాంబాబు అనకాపల్లి మండల అధ్యక్ష ప్రధాన కార్యదర్శులు కృష్ణ మోహన్ లక్ష్మణ్ జిల్లా అదన ప్రధాన కార్యదర్శి గౌరీ నాయుడు తదితరులు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు






## ఎలక్ట్రికల్ బస్సులను ఆర్టీసీనే నిర్వహించాలి

**విజయనగరం (జయ జయహే)**

విజయనగరం ఆర్టీసీ కాంప్లెక్స్ వద్ద రెవిన్యూ భవన్ నందు విజయనగరం మరియు మన్యం జిల్లాల ఎంప్లాయిస్ యూనియన్ విస్తృతస్థాయి సమావేశం జరిగింది.ప్రతిష్టాత్మకంగా ప్రవేశపెట్టిన స్త్రీ-శక్తి పథకము మరింత విజయవంతం కావాలంటే భవిష్యత్ లో రాబోయే ఎలక్ట్రికల్ బస్సులను ఆర్టీసీనే కొని నిర్వహించడం ద్వారా సాధ్యమవుతుందని రాష్ట్ర ప్రధాన కార్యదర్శి, జి.వి.నరసయ్య తెలిపారు.ఆర్టీసీ ఉద్యోగుల హక్కులు, సంక్షేమం, ఉద్యోగ భద్రతకు సంబంధించి ఆర్టీసీ జేఏసీ ఆధ్వర్యంలో వి.సి. మరియు ఎం.డి. మరియు యాజమాన్యంతో చర్చలు జరిపి, ఉద్యోగులకు భద్రతతో పాటు భరోసా కల్పించేలా పలు అంశాలపై ఒప్పందాలు సాధించామని తెలిపారు.ఆర్టీసీలో పనిచేస్తున్న ప్రతి ఉద్యోగికి ఉద్యోగ భద్రత, సంక్షేమం, పదోన్నతులు, ఖాళీల భర్తీ, కొత్త బస్సుల కొనుగోలు, విద్యుత్ బస్సుల విషయంలో ఉద్యోగుల ప్రయోజనాల పరిరక్షణ వంటి అంశాలపై ఎంప్లాయిస్ యూనియన్ స్పష్టమైన వైఖరితో ఉందన్నారు. ఈ సమావేశంలో ఇ.యు. స్టేట్ డిప్యూటీ జనరల్ సెక్రటరీ పి.భానుమూర్తి మాట్లాడుతూ ఆర్టీసీ ఉద్యోగులు ఎదుర్కొంటున్న సమస్యల పరిష్కారానికి జేఏసీ చేసిన పోరాటాల ఫలితంగానే పలు అంశాలపై యాజమాన్యం సానుకూలంగా స్పందించిందన్నారు. ఈసమావేశంలో ఇ.యు రాష్ట్రకార్యదర్శి డి. అరుణ మాట్లాడుచూ ఐక్యంగా ఉంటేనే హక్కుల సాధన సాధ్యమవుతుందన్నారు. ఆర్టీసీ ఉద్యోగులంతా ఐక్యంగా ఉండాలని, యూనియన్లకు అతీతంగా ఉద్యోగుల ప్రయోజనాల కోసం, ఆర్టీసీ పరిరక్షణ కోసం యూనియన్ చేస్తున్న కార్యక్రమాలకు సహకరించాలని కోరారు. ఈ సమావేశంలో కె.కృష్ణారావు, యల్.ఎ.రావు, కె.వి.రమణ, యు.యస్.నారాయణ తదితరులు పాల్గొన్నారు



## అంగన్వాడీలో వేడి భోజనంపై పరిశీలన

**మునగపాక, సెప్టెంబర్ 16, జయ జయహే:**

జాతీయ పోషణ మహోత్సవాలులో భాగంగా మండలంలో మడకపాలెం అంగన్వాడీ కేంద్రంలో బుధవారం తాజా వేడి భోజనం (హెచ్ సి ఎం) తయారుచేసి తల్లులు, అంగన్వాడి మానిటరింగ్ కమిటీ సభ్యులు రుచి చూశారు. భోజనం నాణ్యత, కేంద్ర పరిసరాలు పరిశుభ్రతను పరిశీలించారు. ఈ కార్యక్రమంలో అంగన్వాడీ టీచర్ కేఎంఎస్ జయలక్ష్మి, ఆయా ఎస్.హేమలతతో పాటు గర్భిణీలు, బాలింతలు, మూడు నుంచి ఆరు ఏళ్ళ పిల్లలు తల్లులు పాల్గొన్నారు.




## నూకాంబిక అమ్మవారిని దర్శించుకున్న ఎస్సీ కమిషన్ కె ఎస్ జవహర్

**అనకాపల్లి జయ జయహే**

స్థానిక గవరపాలెంలో వేంచేసి ఉన్న ఉత్తరాంధ్ర ఇలవేల్పు ఆరాధ్య దైవమైన శ్రీశ్రీశ్రీ నూకాంబిక అమ్మవారిని ఎస్సీ కమిషన్ చైర్మన్ కేఎస్ జవహర్ దర్శించుకోవడం జరిగింది వీరికి గవర కార్పొరేషన్ చైర్మన్ మల్ల సురేంద్ర ఆలయ పాలకవర్గ సభ్యులు మరియు దేవస్థానం సిబ్బంది మేళతాళాలతో సాదరంగా స్వాగతం పలకడం జరిగింది అమ్మవారి దర్శనానంతరం వేద పండితులు ఆయనకు వేద ఆశీర్వచనం చేసి దుస్సాలువతో ఘనంగా సత్కరించి అమ్మవారి చిత్రపటాన్ని తీర్థ ప్రసాదములు అందించడం జరిగింది. ఎస్సీ కమిషన్ చైర్మన్ కేస్ జవహర్ మాట్లాడుతూ నోకాంబిక అమ్మవారిని దర్శించుకోవడం చాలా సంతోషంగా ఉందని రాష్ట్ర ప్రజలందరూ ఆయురారోగ్యాలతో సుఖ సంతోషాలతో వర్ధిల్లాలని అమ్మవారి కృపా కటాక్షములు ఈ రాష్ట్ర ప్రజల అందరిపైనా ఉండాలని ఆయన కోరడం జరిగింది ఈ కార్యక్రమంలో ప్రజా ప్రతినిధులు కూటమి నాయకులు, కార్యకర్తలు ఆలయ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు

Publisher suresh peddinti printed and published by him on behalf of SWANSIKAASRE PUBLICATIONS PUBLISHED AT 49-54-5/1, BALAYYASASTRY LAY OUT, VISAKHAPATNAM, 530013, 0891 2519333, 9603 22 3333, APTEL 2021/15454.feedback :jayajayahey@gmail.com